జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 15 సంచిక 288 విశాఖపట్నం | గురువారం 15 జూన్2023 | 8 పేజీలు | వెల : 5.00

కావలెను

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.

## వినతుల పరిష్కారంలో...

# క్వాలిటీ ముఖ్యం

## జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో సీఎం జగన్ వీడియో కాన్ఫరెన్స్



అమరావతి: ప్రజాపాలన ప్రతినిధి: జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 26 జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో వర్చువల్‌గా బుధవారం సమీక్ష చేపట్టారు. జగనన్నకు చెబుదాంతో పాటు గడపగడపకూ మన ప్రభుత్వం, ఉపాధిహామీ పనులు, హౌసింగ్, వ్యవసాయం- సాగునీరు విడుల, జగనన్న భూ హక్కు, భూ రక్ష కార్యక్రమాలపై ఆయన పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ.. జగనన్నకు చెబుదాంలో వచ్చే వినతుల పరిష్కారంలో క్వాలిటీ చాలా ముఖ్యమన్నారు. దీని ద్వారా ప్రజలకు సేవలు అందించడంలో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పుతున్నామని తెలిపారు. అంతేకాకుండా గ్రీవెన్స్‌ను రిజెక్ట్ చేస్తే సంబంధిత ఫిర్యాదుదారు ఇంటికి వెళ్లి.. ఎందుకు రిజెక్షన్‌కు గురైందో చెప్పాలని అధికారులను ఆదేశించారు. ఈనెల 23 నుంచి జులై 23 వరకూ జగనన్న సురక్షా కార్యక్రమం జరుగనున్నట్లు సీఎం తెలిపారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి అనుబంధంగా జగనన్న సురక్షా కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్టిఫికెట్లు, ప్రభుత్వ పథకాలకు సంబంధించిన సమస్యలపై జల్లెడ పడతారన్నారు. వీటి కోసం మండలాధికారులు క్యాంపులు నిర్వహిస్తారని సీఎం జగన్ అధికారులకు తెలిపారు.ఖరీఫ్ పనులు ప్రారంభం అయ్యాయని.. విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల కొరత రాకుండా చూడండలన్నారు. ఎక్కడైనా కల్తీలు కనిపిస్తే.. కలెక్టర్లను, ఎస్పీలను బాధ్యుల్ని చేస్తానన్నారు. అక్రమాలకు పాల్పడే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జులై 1 నుంచి ఇ-క్రాప్ బుకింగ్స్ ప్రారంభించాలని.. సెప్టెంబరు మొదటి వారానికి పూర్తిచేసి.. సెప్టెంబరు నెలాఖరులోగా తుది జాబితాలను గ్రామ సచివాలయాల్లో ప్రదర్శించాలన్నారు. సీసీఆర్సీ కార్డులపై అవగాహన కల్పించి.. కౌలు రైతులకు మేలు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యాకానుక కిట్ల పంపిణీపై మాట్లాడుతూ.. ఎక్కడైనా సరిపడా లేకున్నా, ఇచ్చిన వస్తువుల బాగోలేకున్నా.. వెంటనే సమాచారం తెప్పించుకోవాలన్నారు. నాడు - నేడు కింద పనులు పూర్తిచేసుకున్న పాఠశాలల్లోని తరగతి గదుల్లో ఆరో తరగతి, ఆపైబడ్డ క్లాసులకు సంబంధించి తరగతి గదుల్లో జులై 12 కల్లా.. ఐఎఫ్‌పీ ప్యానెల్స్ ఏర్పాటు కావాలన్నారు. వాటిని చక్కగా వినియోగించుకోవడంపై ఉపాధ్యాయులకు మంచి శిక్షణ ఇవ్వవాలని సీఎం జగన్ సూచించారు.

## మారుతున్న రాజకీయ సమీకరణాలు..

# పట్టు బిగిస్తున్న విపక్షాలు



అమరావతి : ప్రజాపాలన ప్రతినిధి: ఏపిరాజకీయం ముఖచిత్రం మారుతోంది. రాజకీయ సమీకర ణాలు వేగంగా మారిపోతున్నాయి. అధికార వైసీపీని ఓడించడమే లక్ష్యంగా విపక్షాలు వ్యూహాలను రచిస్తూ ఎన్నికల కార్యాచరణను సిద్ధం చేస్తున్నాయి.రానున్న ఎన్నికల్లో పొత్తులతో బరిలోకి దిగి వైసీపీని ఎలాగైనా గద్దె దింపాలన్న లక్ష్యంతో వేగంగా అడుగులు వేస్తున్నాయి. ప్రధాన ప్రతిపక్షమైన టీడీపీ గడిచిన రెండేళ్ళుగా వివిధ కార్యక్రమాలతో ప్రజలకు చేరువయ్యేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పుడు ఎన్నికల సమయం దగ్గర పడ టంతో టీడీపీ లో కలిసి నడిచేందుకు జనసేన, బిజేపీలు ఒక ప్రాథమిక నిర్ణయానికి వచ్చాయి. ఇప్పటికే టీడీపీ, జనసేన మధ్య చర్చలు జరుగుతుండగా వీరితో జతకట్టేందుకు బీజేపీ కూడా దాదాపు సిద్ధమైంది. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ , టీడీపీ అధినేత చంద్రబాబులు ఇటీవల కాలంలో మూడు సార్లు వరస బేటీలు నిర్వహించడం రాష్ట్ర రాజకీయాలను వేడెక్కించాయి. ఇక ఇదే సమయంలో టీడీపీ అధినేత చంద్రబాబు ఢిల్లిలో బీ జేపీ అగ్రనేత హెూంమంత్రి అమిత్ షాతో ఏకాంతంగా సమావేశం కావడం ఈ కాకను మరింత పెంచింది. మహానాడు వేదిక భవిష్యత్ కు గ్యారెంటీ పేరిట మినీ మ్యానిఫెస్టోను ప్రకటించి టీడీపీ ఎన్నికల శంఖారావాన్ని పూరించింది. తాజాగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. వారాహి యాత్ర ను లాంచనంగా ప్రారంభించారు. పొత్తులపై అధికారిక ప్రకటనను ఈ మూడు పార్టీలు చేయకపోయినా దాదాపు పొత్తులు ఖరారయినట్టుగానే రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి.ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు మూడు పార్టీల పొత్తుకు నిదర్శనంగా కనిపిస్తున్నాయి. ఈ రెండు పార్టీలతో కలిసి నడిచేందుకు బీజేపీ కూడా సిద్ధమైంది. రాష్ట్రంలో బీజేపీ అగ్రనేతలు, కేంద్ర మంత్రులు తరచూ పర్యటిస్తూ పార్టీ శ్రేణులను ఎన్నికలకు సమాయత్తం చేస్తున్నారు. తాజాగా బీజేపీ అగ్రనేత అమిత్ షా విశాఖ వేదికగా అధికార వైసీపీ పై తీవ్ర స్ధాయిలో విమర్శలు గుప్పించారు. మరో వైపు ఇప్పటికే తెలంగాణాలో బస చేసిన ఆయన ఖమ్మంలో ఎన్టీఆర్ కు నివాళులు అర్పించనున్నారు. ఈ సంకేతాలన్ని టీడీపీ తో పొత్తులను స్పష్టం చేస్తున్నట్లుగా రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.



## మణిపుర్‌లో మళ్లీ హింస..

### 9 మంది మృతి..!

ఇంఫాల్: ప్రజాపాలన ప్రతినిధి: జాతుల మధ్య ఘర్షణలతో చెలరేగిన హింస కారణంగా కొద్దిరోజులుగా ఈశాన్య రాష్ట్రం మణిపుర్ అట్టుడుకుతోంది. ఈ క్రమంలో ఆ రాష్ట్రంలో సాధారణ పరిస్థితులు నెలకొల్పేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తోన్న ప్రయత్నాలకు ఎదురుదెబ్బ తగిలింది..అక్కడ మరోసారి చోటుచేసుకున్న కాల్పుల ఘటనలో తొమ్మిది మంది చనిపోయినట్లు తెలుస్తోంది. మృతుల్లో ఓ మహిళ కూడా ఉందని సమాచారం. పలువురు గాయపడినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఇంఫాల్ తూర్పు జిల్లాలోని ఖమెన్ లక్ ప్రాంతంలో మళ్లీ ఘర్షణలు చెలరేగాయి. ఉగ్రవాదులు, గ్రామ వాలంటీర్ల మధ్య సోమవారం రాత్రి వరకు ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటన కారణంగా తొమ్మిది మంది మృతి చెందారని, ఐదుగురు గాయపడ్డారని తెలుస్తోంది. అయితే దీనిపై అధికారిక ధ్రువీకరణ మాత్రం రాలేదు. గాయపడిన వారిని దగ్గర్లోని ఆసుపత్రుల్లో చేర్చారు. దాంతో కర్ఫ్యూ అమలు చేస్తోన్న సమయం మరింత పెరిగింది. ఆంక్షల సడలింపులకు కోత పడింది..

## మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం: టీడీపీ అధినేత చంద్రబాబు




చిత్తూరు: ప్రజాపాలన ప్రతినిధి: టీడీపీ అధికారంలోకి వస్తే ఏపీలో మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తామని మాజీ సీఎం, టీడీపీ అధినేత చంద్రబాబు హామీ ఇచ్చారు. మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని చెప్పారు. కుప్పం నియోజకవర్గంలో పర్యటిస్తున్న ఆయన అన్నారు. అధికారంలోకి రాగానే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, ఏపీలో నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలంటే టీడీపీ అధికారంలోకి రావాలని అన్నారు. పేదలను ధనికులుగా మార్చడమే టీడీపీ లక్ష్యమని పునరుద్ఘాటించారు. టీడీపీ కార్యకర్తలు ఉత్సాహంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కుప్పంలో పెండింగ్ పనులన్నీ పూర్తిచేస్తున్నామని చెప్పారు.

**టీడీపీ హయాంలోనే కుప్పం అభివృద్ధి..**

తెలుగుదేశం పార్టీ హయాంలోనే కుప్పం అభివృద్ధి జరిగిందని చంద్రబాబు అన్నారు. పులివెందులకు సైతం నీళ్లు ఇచ్చిన ఘనత టీడీపీదే గుర్తుచేశారు. కానీ కుప్పంపై వైసీపీ సర్కార్ కక్ష కట్టిందని విమర్శించారు. వైసీపీ ఈ నాలుగేళ్లలో కుప్పంలో ఏ ఒక్క పని చేయలేదని మండిపడ్డారు. కుప్పంను వైసీపీ నేతలు దోచుకుంటున్నారని, వైసీపీ దొంగలను తరిమికొట్టాల్సిన బాధ్యత ప్రజలదేనని పిలుపునిచ్చారు. అధికారంలోకి రాగానే పెండింగ్ పనులన్నీ పూర్తిచేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. తప్పుచేసిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు.

## లోక్‌సభకు ముందస్తు ఎన్నికలు జరిగితే బాగుంటుంది: బీహార్ సీఎం నితీశ్‌కుమార్



పట్నా:ప్రజాపాలన ప్రతినిధి: దేశంలో లోక్‌సభకు ముందస్తు ఎన్నికలు జరిగితే బాగుంటుందని బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ అన్నారు. దేశంలో అభివృద్ధి పనులు చేశామని గొప్పలు చెప్పుకుంటున్న బీజేపీ సర్కారుకు ముందస్తు ఎన్నికలకు రావడానికి అభ్యంతరమేముందని వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు. దేశంలో ఎప్పుడు సాధారణ ఎన్నికలు జరుగుతాయో ఎవరికి తెలియదని, కాబట్టి తాను సాధ్యమైనంత త్వరగా ఎన్నికలకు వెళ్లాలని కేంద్రాన్ని కోరుతున్నానని ఆయన పేర్కొన్నారు. దేశంలో ముందస్తు ఎన్నికలు జరగాలని తాను ఎప్పటి నుంచి చెబుతూ వస్తున్నానని నితీశ్ కుమార్ చెప్పారు. సాధారణ ఎన్నికలు ఎంత ముందు జరిగితే అంత మంచిదని ఆయన వ్యాఖ్యానించారు. ముందస్తు ఎన్నికలకు వస్తే బీహార్‌లో కేంద్ర ప్రభుత్వం ఏం చేసిందో.. రాష్ట్ర ప్రభుత్వం ఏం చేసిందో ప్రజలే తేల్చి చెబుతారని అన్నారు.

జై భీమ్




రిజర్వేషన్స్ కావాలా....?

జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కావాలా....?

ఆలోచించండి!

- 1951 లో ఇండియా జనాభ 37 కోట్లు
- 2021 ఇండియా జనాభా 139 కోట్లు
- 2016 లెక్కల ప్రకారం నేషనల్ శాంపిల్ సర్వే (NSSO ) వారు కులాల జనాభా నిష్పతి BC 41% ,SC 20%, ST 9%, OC 30%
- ప్రస్తుతం అనుభవిస్తున్న రిజర్వేషన్స్ BC 27%, SC15.5%, ST 7.5%, OC 50%

ఆలోచించండి!

రిజర్వేషన్ కావాలా? రిప్రజెంటేషన్ కావాలా?

జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్స్ కావాలని ప్రతిపాదిస్తుంది

పూలే అంబెడ్కర్ రాజ్యాధికార సమితి

# జగనన్న విద్యా కానుక కిట్స్ పంపిణీ సకాలంలో పూర్తి చేయాలి

**వీడియో కాన్ఫరెన్సులో పేర్కొన్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి**



విశాఖపట్నం, ప్రజా పాలన ప్రతినిధి జూన్ 14: వివిధ ప్రభుత్వ సేవలకు సంబంధించి ప్రజల సమస్యలను నిర్దిష్ట సమయంలోగా నాణ్యతతో పరిష్కరించడమే ''జగనన్నకు చెబుదాం'' కార్యక్రమం లక్ష్యం అని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, ఎస్పీలతో రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్నకు చెబుదాం, గడప గడపకు మన ప్రభుత్వం పనులు, బిల్లుల అప్లోడ్, ఎంజిఎన్ఆర్ఈజిఎస్ పనులు, లేబర్ బడ్జెట్, గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, డా.వైఎస్సార్ హెల్త్ క్లినిక్ లు, ఎఎంసియులు మరియు బిఎంసియులు, వైఎస్సార్ డిజిటల్ లైబ్రరీల భవన నిర్మాణాలు, జగనన్న హౌసింగ్ ప్రోగ్రాం, వ్యవసాయం మరియు నీటి విడుదల, వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూరక్ష పథకం, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ జగనన్న భూ హక్కు భూ రక్షా పథకం కింద చేపడుతున్న రెండోదశ పనులను నిర్ణీత సమయం లోగా పుర్తి గావించాలన్నారు . గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా ప్రజాప్రతినిధులు, ప్రజల నుంచి అధికారి దృష్టికి తీసుకు వచ్చిన గ్రామ, మండల స్థాయి సమస్యలను వెంటనే పరిష్కారం చెయ్యాల్సి ఉంటుందన్నారు. ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పనులకు చెందిన కనీస వేతనం రాష్ట్ర సగటుకు తగ్గకుండా ఫీల్డ్ అసిస్టెంట్లు పనులు గుర్తించి పనులు చేపట్టాలని అన్నారు. ఉదయం 6.30 గంటల నుంచి 11 గంటల లోగా, సాయంత్రం 3 గంటల నుంచి ఆయా పనులు చేపట్టి సగటు వేతనం రూ.270 వచ్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. ఉపాధిహామీ పథకం కింద హార్టికల్చర్ కు చెందిన పనులను ప్రారంభించి పూర్తి చెయ్యాలని పేర్కొన్నారు. ప్రాధాన్యత భవనాల నిర్మాణం పనులు సకాలంలో పూర్తి చెయ్యాలని, డిసెంబర్ నాటికి దాదాపు పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకుని రావలసి ఉందన్నారు. జగనన్న విద్యా కానుక కిట్స్ పంపిణీ సకాలంలో పూర్తి అవ్వాలని ముఖ్యమంత్రి స్పష్టం చేసారు. డిజిటల్ తరగతుల ద్వారా బోధన పద్ధతులను నిర్వహించేలా చర్యలు తీసుకుని, అందుకు అనుగుణంగా ఆయా ఐ ఎఫ్ బి ఏజెన్సీలదే పూర్తి బాధ్యత అని పేర్కొన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా నుంచి కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున, జాయింట్ కలెక్టర్ కె.యస్.విశ్వనాథన్, జివియంసి కమీషనర్ సియం సాయికాంత్ వర్మ, సిపిఓ శ్రీనివాసరావు, హౌసింగ్ పీడీ శ్రీనివాసరావు, డియల్ డిఓ పూర్ణిమా దేవి, జిల్లా పరిషత్ సిఇఓ శ్రీరామమూర్తి, జిల్లా వ్యవసాయ అధికారి అప్పలస్వామి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి కె.సూర్యరావు, మున్సిపల్ కమిషనర్ లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు .

## ఉన్నత పాఠశాలలో ఎన్రోల్మెంట్ డ్రైవ్ కార్యక్రమం



బండారుపల్లి :ఉన్నత పాఠశాలలో ఎన్రోల్మెంట్ డ్రైవ్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ డ్రైవ్ లో ప్రధానోపాధ్యాయులు నిర్మల కుమార్ గుణశేఖర్ సుబ్రహ్మణ్యం ద్వారకానాథ్ రెడ్డి సురేష్ బాబు రాధా వెంకటేష్ కుమార్ రాజా రామచంద్ర ఉపాధ్యాయులందరూ పాల్గొని ఇంటింటికి వెళ్లి బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని బాల కార్మికులుగా వాళ్లను పనికి పరిమితం చేయకుండా పనులు చేర్చాలని ప్రధానోపాధ్యాయులు మరియ విద్యార్థులు తల్లిదండ్రులకు విన్నవించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే చంటిబాబు..



గోకవరం ప్రజా పాలన జూన్ 14మండల కేంద్రమైన గోకవరం డ్రైవర్ కాలనీ చెందిన నక్క ప్రసాద్, రాజేశ్వరి ల కుమారుడు జీసస్ విన్సీ ప్రాణాంతకమైన వ్యాధితో మృత్యువుతో పోరాడుతున్న. వైద్య ఖర్చులు నిమిత్తం ఉన్న ఇంటిని కూడా అమ్ముకొని అప్పుల పాలైన ఆ కుటుంబ సభ్యులకు. పరిస్థితి తెలుసుకుని మండల పరిషత్ అధ్యక్షులు సుంకర శ్రీవల్లి వీరబాబు. శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు దృష్టికి తీసుకువెళ్లగా సానుకూలంగా స్పందించి జీసస్ విన్సీ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు.1,60,000 వెలు. అందే విధంగా కృషి చేశారు. ఆ కుటుంబ సభ్యులు కు ఎప్పుడు చేతికందిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు ఎంతో ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు వచ్చేలా చేసిన జగ్గంపేట ఎమ్మెల్యే చంటి బాబుకు, గోకవరం ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబుకు లబ్ధిదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలం వైసిపి నాయకులు, పాల్గొన్నారు...

## అంగడి దుకాణాల సముదాయం త్వరిగతిన పూర్తి చేయాలి



ఏర్పేడు: ఏర్పేడులో అంగడి దుకాణాల సముదాయం తురతి గర్జన పూర్తి చేయాలి. సర్పంచుల సంఘం అధ్యక్షుడు నల్ల పాలెం శివయ్య మాట్లాడుతూ శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు దుకాణ సముదాయాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని , 9 దుకాణాలు ఈ దుకాణ సముదాయాల విలువ 57లక్షలు నిర్మాణం ఖర్చు అవుతుందని,ప్రజలకు త్వరగా అందుబాటులోకి ఈ దుకాణాలనుతేవాలని సూచించారు. ఈ నిర్మాణంలో భాగంగా డి ఈ ప్రభాకర్ రెడ్డి ఏయ్ రవితేజ మేస్త్రి చంద్రయ్య ఇంజనీరింగ్ అసిస్టెంట్ శివచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం

**ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో బాధితులకు ఆర్థిక సహాయం**

**ఆపద ఎక్కడుంటే అక్కడ ఫ్రెండ్స్ ఉంటారని గౌరవ అధ్యక్షులు తెలియజేశారు**



బాపట్ల ప్రజాపాలన రూరల్ జూన్ 14: బాపట్ల మండలం నందిరాజుతోట కు చెందినటువంటి ఆరేపల్లి వెంకటరమణమ్మ పూరిల్లు 13వ తేదీ మంగళవారం నాడు అగ్నిప్రమాదం సంభవించి సర్వం కోల్పోయిన అగ్ని బాధితులకు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేయడం బాధితులకు కొంత ధైర్యాన్ని కల్పిస్తుందని ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి బత్తుల సురేష్ అన్నారు. వెంకటరమణమ్మ పూరి ఇంట్లో అద్దెకు ఉంటూ చిరు వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న తరుణంలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం సంభవించి పూర్తిస్థాయిలో ఇల్లు మొత్తం కాలిపోవడంతో కట్టుబట్టలతో రోడ్డుపై ఉన్న బాధితులకు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 25 కేజీల బియ్యం తో పాటు, రూ 4వేలు ఆర్థిక సహాయన్ని బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా బత్తుల సురేష్ మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న బాధితులను కొంతమేర ఆదుకునేందుకు స్నేహితుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆర్గనైజేషన్ ఎల్లప్పుడూ ముందుంటుంది అన్నారు. బాధితులను ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు ముందుకు రావాలని కోరారు. అగ్నిప్రమాదం సంభవించడం వల్ల బాధితులకు సుమారు నాలుగు లక్షల రూపాయలు మేరా ఆస్తి నష్టం జరిగిందని పేదలను ఆదుకుని వారిని ఆర్థికంగా పెంపొందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయవలసిన అవసరం ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, అధ్యక్షులు బండ్రెడ్డి గోపి, ఉపాధ్యక్షులు సుభాని, ట్రెజరర్ జోగి సువర్ణ రాజు, సభ్యులు విన్నకోట శ్రీనివాసరావు, చేగుడి దాసు, కందుల శ్రీకాంత్, కోటికలపూడి జయరాం, యాశం రాజా రమేష్, బొడపాటి మణికంఠ, గ్రామస్తులు సముద్రాలు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండెల్ మనీ కార్యకలాపాల విస్తరణ



విజయవాడ,ప్రజా పాలన ప్రతినిధి : ఇండెల్ కార్పొరేషన్ ఫ్లాగ్‌షిప్ కంపెనీ నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ (ఎన్బీఎఫ్సీ) ఇండెల్ మనీ తన జాతీయ విస్తరణ ప్రణాళికలో భాగంగా పశ్చిమ, మధ్య భారతదేశంలో తన ఉనికిని బలోపేతం చేయనుందని ఆ సంస్థ ఈడీ, సీఈవో ఉమేష్ మోహనన్ తెలిపారు. ఇండెల్ మనీ ప్రస్తుతం మహారాష్ట్ర, ఒడిశా, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, తెలంగాణ, పుదుచ్చేరి, కేరళ తదితర ఎనిమిది రాష్ట్రాలలో 250 పైగా శాఖల ద్వారా తన కార్యకలాపాలను నిర్వహిస్తోందని పేర్కొన్నారు. ఎఫ్వై24లో 105 శాఖలను ప్రారంభించడం ద్వారా పాన్-ఇండియా రోడ్ మ్యాప్‌ను దూకుడుగా కొనసాగిస్తోందన్నారు. ఇందులో 45 శాఖలు ఉన్నాయన్నారు. మహారాష్ట్ర, గుజరాత్, రాజస్థాన్ మధ్యప్రదేశ్లో కూడా ఉన్నాయని తెలిపారు. ఎఫ్వై23లో ఇండెల్ మనీ అపూర్వమైన 250 శాతం వృద్ధిని సాధించిందన్నారు. బీఎఫ్ఎస్ఐ లీడర్‌షిప్ సమ్మిట్ అవార్డ్స్ 2023లో ఇండెల్ మనీ 'వేగంగా వృద్ధి చెందుతున్న ఎన్బీఎఫ్సి ఆఫ్ ది ఇయర్' అవార్డును గెలుచుకుందని వెల్లడించారు.

## ప్రతిపక్షాలు చూసి మాట్లాడాలి... కళ్ళు తెరిస్తే అభివృద్ధి కనబడింది

**ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి.**



పల్నాడు జిల్లా నరసరావుపేట జూన్ 14 ప్రజా పాలన ప్రతినిధి: నరసరావుపేట మండలం పెద్దిరెడ్డిపాలెం గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలే,అభివృద్ధి లేదు అంటున్న ప్రతిపక్షాల విమర్శలకు సమాధానము శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.నరసరావుపేట మండలం పెద్దిరెడ్డిపాలెం గ్రామంలో జరిగిన నిన్న సాయంత్రం సిసి రోడ్లు మరియు డ్రైనేజీ కార్యక్రమాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నరసరావుపేట నియోజకవర్గంలో అభివృద్ధి ,సంక్షేమం లేదు అంటున్న ప్రతిపక్ష పార్టీల విమర్శలకు సమాధానమే,ఈ పెద్దిరెడ్డిపాలెం గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి మరియు ఈ గ్రామ ప్రజలకు అందుతున్న సంక్షేమ ఫలాలు అని ,ప్రతిపక్షాలకు చురకలు అంటించారు.గడపగడప కార్యక్రమంలో ఇచ్చిన హామీ మేరకు సుమారు 14 లక్షల రూపాయల వ్యయంతో గ్రామంలో సిసి రోడ్లు మరియు డ్రైనేజీ వ్యవస్థను ప్రారంభించారు. ఈ గ్రామంలో సుమారు కోటిన్నర రూపాయలతో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్ మరియు సిసి రోడ్లు డ్రైనేజీ తదితర అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేశా మని, సుమారు 8 కోట్ల 19 లక్షల రూపాయలు సంక్షేమ పథకాల ఈ గ్రామ ప్రజలకు పంపిణీ చేశామని,రానున్న రోజుల్లో ఇంకా పది లక్షల రూపాయల నిధులతో మిగిలిన సిసి రోడ్లు డ్రైనేజీ కార్యక్రమాలను కూడా పూర్తి చేస్తామని తెలియజేశారు. గతంలో ఒక గ్రామానికి 10 కోట్ల రూపాయలు అభివృద్ధి మరియు సంక్షేమ ఫలాలను అందించిన ప్రభుత్వం చరిత్రలోనే లేదని ఒక్క జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ మాత్రమే ఇంత అభివృద్ధి చేయగలిగిందని,రానున్న రోజుల్లో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజలందరూ సంపూర్ణ మద్దతు అందించి,తిరిగి వైఎస్ఆర్సిపి ప్రభుత్వాన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమం నడికట్టు శ్రీకాంత్ రెడ్డి గారు,భవనం సుధాకర్ రెడ్డి ,యేరువ శివారెడ్డి,మరియు గ్రామ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారులి

## భారత రాజ్యాంగ నిర్మాత విగ్రహం చూస్తే భయమెందుకు..?

**దళితులపై దాడులు జరుగుతుంటే దళిత ప్రజా ప్రతినిధులు ఏం చేస్తున్నట్లు..?**

**మట్టుపల్లి సుబ్బరాయుడు భీమ్ రక్ష ఫెడరేషన్ వ్యవస్థాపకులు**



తూర్పు గోదావరి జిల్లా :జగ్గంపేట నియోజకవర్గంలో ని గోకవరం (మం) తిరుమలయ్య పాలెం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల నందు భారతరత్న నవ భారత రాజ్యాంగ నిర్మాత డా " బాబా సాహెబ్ అంబేడ్కర్ విగ్రహన్ని ధ్వసం చేయాలని కుట్రపన్నిన వారిపై చర్యలు తీసుకోకుండా ప్రశ్నించిన వారిపై విచక్షణారహితంగా పోలీసులు దాడి చేయటాన్ని భీమ్ రక్ష ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా దక్షణాది రాష్ట్ర ల ప్రధాన కార్యదర్శి మట్టుపల్లి సుబ్బరాయుడు త్రీవంగా ఖండించారు . వారు పోలీసులను ఉద్దేశించి. రక్షక బటుల లేక రాజకీయ పార్టీలకు కొమ్ముకాసే రౌడీలా అని ధ్వజమెత్తారు భారత రాజ్యాంగం కల్పించిన హక్కులో భాగంగా భారత రాజ్యాంగ నిర్మాత విగ్రహాన్ని ధ్వసం చేసే వారిపై చర్యలు తీసుకోమని ప్రశ్నించడమే నెరమైతే ఆ భారత రాజ్యాంగం అవలవుతున్న దేశం లో మీరు జీవించడం కూడా నేరమే కాద తక్షణమే మీరు దేశం విడిచి పోవాలని హెచ్చరించారు. ప్రజల సంక్షేమం కోసం పనిచేయవలసిన ప్రభుత్వాలే ప్రజల మాన - ప్రాణాలు తీస్తుంటే ప్రభుత్వాలలో ఉండే ప్రజా ప్రతినిధులు ఎక్కడ నిద్రపోతున్నారని ప్రశ్నించారు . ఎస్సి సామాజిక వర్గాలపై ఇంత కుల వివక్షత జరుగుతుంటే ఎస్సి కమిషన్. ఎస్సి కార్పొరేషన్. ఎస్సి సాంఘిక సంక్షేమ శాఖ. ఎస్సి హోమ్ మినిస్టర్ ఎస్సి సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎందుకు ఉన్నట్లు ఎవరిని రక్షించటం కోసం ఉన్నట్లు అని మండిపడ్డారు ఎస్సి లపై రోజు రోజు కు దాడులు పెరిగి పోతుంటే చోద్యం చూస్తున్న ఆధిపత్య రాజకీయ పార్టీలలో ఉండే ఎస్సి నాయకులకు ఏ మాత్రం ఆత్మగౌరవం ఉన్నా తక్షణమే మీ పదవులకు రాజీనామాలు చేసి పార్టీలకు అతీతంగా పార్టీలలో నుండి బయటకు వచ్చి అంబెడ్కర్ చూపించిన నీలి జెండాను ఎత్తుకోవాలని కోరారు దళితులను విచక్షణారహితంగా కొట్టి తప్పుడు కేసులు బనాయించిన పోలీసుల పై చర్యలు తీసుకుంటూ తప్పుడు కేసులను ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ దళితులంతా ఏకతాటిపైకి వచ్చి రాబోయే సార్వత్రిక ఎన్నికలలో మన ఓటు - మన సీటు అనే నినాదంతో ఆధిపత్య రాజకీయ పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

## విద్యార్థులకు పుస్తక పంపిణీ



ఏర్పేడు : పల్లం ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు పుస్తక పంపిణీ జరిగింది ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండలం విద్యాశాఖ అధికారి డి ప్రేమలత జడ్పిటిసి కావేరి తిరుమలయ్య, వైస్ ఎంపీపీ జమల శ్రీనివాసులు, వైసీపీ సీనియర్ నాయకులు రమణ యాదవ్, కోఆప్షన్ నెంబర్ బతి శెట్టి, జనార్ధన్, సిఆర్పి సురేష్ మునీశ్వర్, మురళి ,గురు ప్రసాద్ పాల్గొని విద్యార్థులందరికీ జగనన్న విద్యా కానుకను విద్యార్థులు అందరికీ అందించారు.

## ముఖ్యమంత్రి పదవి ఇస్తే సంతోషంగా స్వీకరిస్తా

కాకినాడ: ముఖ్యమంత్రి పదవి ఇస్తే సంతోషంగా స్వీకరిస్తానని జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. విడిగా వస్తానో.. ఉమ్మడిగా వస్తానో నిర్ణయించుకోలేదని, ఈసారి అసెంబ్లీలోకి జనసేన అడుగుపెడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. జనసేనను ఎవరు ఆపుతారో చూస్తామని వైసీపీకి సవాల్ విసిరారు. ఈ మేరకు జిల్లాలోని కత్తిపూడిలో జనసేన బహిరంగ సభలో జనసేనాని పవన్ కల్యాణ్ ప్రసంగం చేశారు. పరిపాలించేవాడు నిజాయితీపరుడై ఉండాలని, నాయకులు బాధ్యతగా లేనప్పుడు కచ్చితంగా ప్రశ్నిస్తామని స్పష్టం చేశారు. దోపిడీ, అవినీతిపరులతోనే తన పోరాటమని స్పష్టం చేశారు. ఏపీలో అవినీతి, అరాచక పాలన సాగిస్తున్నారని వైపీపీపై మండిపడ్డారు. ప్రజలను దోపిడీ చేస్తూ తనను టార్గెట్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 151 అసెంబ్లీ సీట్లున్న వైసీపీ .. జనసేనను టార్గెట్ చేస్తోందంటే పార్టీ ఎంత బలంగా ఉందో అర్థమౌతోందని వ్యాఖ్యానించారు.

నవంబర్‌లోనో, డిసెంబర్‌లోనో ఎన్నికలు..

ఆంధ్రప్రదేశ్‌లో నవంబర్‌లోనో, డిసెంబర్‌లో ఎన్నికలు జరుగుతాయని జనసేనాని పవన్ కల్యాణ్ అన్నారు. ముందస్తు ఎన్నికలు రావని ముఖ్యమంత్రి జగన్ కథలు చెబుతున్నారని వ్యాఖ్యానించారు. కీలక పోస్టులన్నీ ఒక కులానికే పరిమితం చేయడం సరికాదని అన్నారు. అమరావతి ఒక కులానికే చెందినది అనుకుంటే ఆనాడే జగన్ ఎందుకు వ్యతిరేకించలేదని ప్రశ్నించారు. ప్రాంతాలు, కులాల మధ్య చిచ్చుపెడుతున్నారని మండిపడ్డారు. వైసీపీకి పోలవరం ఏటీఎం లాంటిదని విమర్శలు గుప్పించారు.

కక్షగట్టి ఓడించారు.. ఎన్ని వ్యూహాలైనా వేస్తాం..

" నేను అసెంబ్లీలోకి రాకూడదనే కక్షగట్టి ఓడించారు. ఈసారి అసెంబ్లీలో కచ్చితంగా అడుగుపెడతా. దాని కోసం ఎన్ని వ్యూహాలైనా వేస్తాం. అసెంబ్లీలో అడుగుపెట్టకుండా ఎవరు అడ్డుకుంటారో చూస్తా. విడిగా వస్తానో.. ఉమ్మడిగా వస్తానో నిర్ణయించుకోలేదు.

## అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లింగ్ ముఠా సభ్యుల అరెస్ట్: జిల్లా ఎస్పీ శ్రీ పి. పరమేశ్వర రెడ్డి ఐపీఎస్.,



ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి గంజాయి అక్రమ రవాణా మరియు కలిగి ఉండటమూ రెండూ చట్ట ప్రకారం నేరము. కావున అటువంటి వారి మీద కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, వారి ఆస్తులను జప్తు చేసి %్రూణ-ూష్% కింద చర్యలు తీసుకుంటామని తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ పి. పరమేశ్వర రెడ్డి ఐపీఎస్., SEB అదనపు ఎస్పీ శ్రీ రాజేంద్ర గారు ఇది వరకే స్పష్టమైన ఆదేశాలను జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులకు జారీ చేయడం జరిగింది. వారి ఆదేశాల ప్రకారం మంగళవారం నాడు సాయంత్రం భారీ మొత్తంలో గంజాయి అక్రమ రవాణాను అడ్డుకొని పట్టుకోవడం జరిగింది. వెంకటగిరి సర్కిల్, ఏర్పేడు నందు 13-6-2023 సాయంత్రం 5:00 %జూఎ% గంటల సమయంలో వాహనాలు తనిఖీ చేస్తూ ఉండగా %ఖూ 01 దీఖీ 1073 మీఖ్ష్ఠుఅనతీఖు శఖఎ% వాహనంలో గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ముగ్గురిని అరెస్టు చేయడం జరిగింది. వారి వద్ద నుంచి 150 %నెష్ర% ల గంజాయి 4 మొబైల్ ఫోన్లు, %మీఖ్ష్ఠుఅనతీఖు శఖఎ% వాహనం సీజ్ చేయడం జరిగింది. ఈ గంజాయి రవాణా గురించి విచారించగా వారు తెలిపిన వివరాలు ప్రకారం వారు అనకాపల్లి, విశాకపట్టణం ఏజెన్సీ తదితర ప్రాంతాల నుంచి గంజాయి స్మగ్లింగ్ చేసి, సరఫరా చేసే ముఠాకు చెందిన ఇద్దరు, కేరళ రాష్ట్రానికి చెందిన కొనుగోలుదారుడు యొక్క గంజాయి స్మగ్లింగ్ ముఠాకు చెందిన ఇంకా కొందరిని అరెస్టు చేయవలసి ఉన్నదని తెలిపారు.

## శ్రీశ్రీశ్రీ కాశీ విశ్వేశ్వర ఆలయం ప్రథమ వార్షికోత్సవం



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి జూన్:శ్రీ శ్రీశ్రీ కాళీ విశ్వేశ్వర ఆలయం ప్రథమ వార్షికోత్సవం భీమిలి మండలం, టి.నగరపాలెం పంచా యతి గొల్లలపాలెంలో మంగళవారం ఘనంగా నిర్వహిం చినట్లుఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 9.30 కు స్వామి వారి కళ్యాణం రాట వేసినట్లు చెప్పారు. 14వ బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు అన్న సంతర్పణ, 4 గంటలకు స్వామి వారి ఊరేగింపు. 5.30 గంటలకు సదస్సు పుష్పాంజలి, రాత్రి 9.30 కు శ్రీశ్రీశ్రీ కళ్యాణ మహోత్సవం. ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

# వారాహి యాత్ర విజయవంతానికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రయాణం





జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పాటంశెట్టి సూర్యచంద్ర ముఖ్య నాయకులు జగ్గంపేట గ్రామ దేవత శ్రీ శ్రీ రావులమ్మ అమ్మవారి దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదం తీసుకొని ఈరోజు పవన్ కళ్యాణ్ గారు చేపట్టబోయే వారాహి యాత్ర విజయవంతం చేయడానికి శ్రీ రాములమ్మ తల్లి గుడి దగ్గర నుంచి బయలుదేరడం జరిగింది ఈరోజు సాయంత్రం నాలుగు గంటలకి కత్తిపూడి భారీ బహిరంగ సభకు నియోజకవర్గంలో 83 గ్రామాల నుంచి ప్రతి గ్రామ జనసేన సైనికులు జనసేన నాయకులు వీర మహిళలు ప్రతి ఒక్కరూ పెద్ద ఎత్తున నియోజకవర్గం నుంచి సుమారు 20 నుంచి 30 వేల మంది వరకు కూడా ఈ యొక్క యాత్రలో పాల్గొని విజయవంతం చేయడానికి సిద్ధపడ్డారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బుదిరెడ్డి శ్రీనివాస్, నియోజకవర్గ నాయకులు పాలిశెట్టి సతీష్, కిర్లంపూడి మండల అధ్యక్షుడు ఉలిసి అయిరాజు, జగ్గంపేట మండల అధ్యక్షుడు మరిశే రామకృష్ణ , జగ్గంపేట మండలం మహిళా అధ్యక్షురాలు లంకపల్లి భవాని, జగ్గంపేట మండల బిసి సెల్ అధ్యక్షుడు రేచిపూడి వీరబాబు, గండేపల్లి మండల ఉపాధ్యక్షుడు సోడసాని కామరాజు, జగ్గంపేట మండలం ఉపాధ్యక్షుడు తోలాట ఆదినారాయణ నియోజకవర్గ ముఖ్య నాయకులు జనసేన సైనికులు వీర మహిళలు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నాగయ్య సుబ్బమ్మ దంపతులకు నేను అని భరోసా ఇచ్చిన బియ్యపు పవిత్రరెడ్డి



ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి శ్రీకాళహస్తి మండలంలోని వేల్లంపల్లి ఎస్టికాలనీ గ్రామం నందు జీవనం సాగిస్తున్న నాగయ్య, సుబ్బమ్మ, దంపతుల పూరిగుడిసె అగ్నికి ఆహుతి అవ్వడంతో సమాచారం అందుకున్న శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి గారి కుమార్తె శ్రీపవిత్ర రెడ్డి బియ్యపు గారు హుటాహుటిన వెల్లంపల్లి గ్రామానికి చేరుకొని అక్కడ పరిస్థితులను సమీక్షించారు,బాధితులను పరామర్శించి ఓదార్చారు, 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం, 150 కిలోల బియ్యం అందజేశారు, హౌసింగ్ వారితో మాట్లాడి, గృహాన్ని మంజూరు చేసిస్తానని బాధితులకు హామీ ఇచ్చారు.బాధితులు మాట్లాడుతూ..పూర్తిగా నష్టపోయి నిలువ నీడ లేక ఇబ్బందులు పడుతున్న తమని, మానవతా దృక్పథంతో స్పందించి తమకు పట్టెడుఅన్నం తినడానికి లి150 కిలోల బియ్యం, మరియు లి15 వేలరూపాయలులి ఆర్థిక సహాయం చేసిన శ్రీపవిత్ర రెడ్డి గారికి, కృతజ్ఞతలు తెలియజేశారు.తమకష్టాన్ని తనకష్టం గా భావించి వెనువెంటనే స్పందించిన ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.శ్రీపవిత్ర రెడ్డి గారు మాట్లాడుతూ..గ్రామాలలో కష్టాలు ఉన్నాయంటూ సెల్ఫీలకు ఫోజులిస్తూన్న ప్రతిపక్షనాయకులకు నియోజకవర్గ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి గారు చేస్తున్న సేవలు అర్థంకావని, శ్రీకాళహస్తి మండలంలోని వెల్లంపల్లి గ్రామంనందు అగ్నికి ఆహుతైన పురిగుడిసె విషయం తెలుసుకున్న ఎమ్మెల్యేగారు ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం చేయమని తనను పంపించారని అలాంటి మహోన్నత వ్యక్తి గురించి తెలుసుకోవాలని హితువు పలికారు, బాధితులకు నెల రోజుల లోపల హౌసింగ్ శాంక్షన్ జరిగేలా కార్యాచరణ చేపడతానని తెలియజేశారు, గ్రామంలో ఎవరికి ఎటువంటి సమస్యలున్న శ్రీకాళహస్తి ఎమ్మెల్యే గారి కార్యాలయం నందు తెలియజేస్తే ఆ సమస్యను త్వరితగతిగా పూర్తిచేసే విధంగా కార్యాచరణ చేపట్టడానికి కార్యాలయం నందు తమ ఎల్లప్పుడూ ప్రజాసేవలో ఉంటామని గ్రామస్తులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వనమ్మ, మాజీ ఎంపీటీసీ పార్వతి,శీలవనూరు వాసుదేవ రెడ్డి, పాప యాదవ్, ప్రసాద్ యాదవ్, కృష్ణ యాదవ్,శంకర్ యాదవ్, లోకేష్, కలివేలయ్య, ఈశ్వరయ్య, ప్రసాద్ నాయుడు, మండల యూత్ కన్వీనర్ వేంపల్ల సురేంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## లైఫ్ స్కిల్స్ ఓకేషనల్ జూనియర్ కాలేజీ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట జూన్ 14 ప్రజా పాలన ప్రతినిధి: పట్ట ణంలో పాతపేటగడ్డ వద్ద లైఫ్ స్కిల్స్ ఒకేషనల్ జూని యర్ కాలేజ్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిధులుగా టిడిపి జాతీయ కోశాధికారి నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, మా జీ మున్సిపల్ చైర్మన్ శ్రీ శ్రీరాం సుబ్బారావు,శ్రీరాం జ య పాల్గొన్నారుఈ సందర్భంగా తాతయ్య మాట్లా డుతూజగ్గయ్యపేట పరిసర ప్రాంత విద్యార్థులకు ఉ పాధి అవకాశాలను విస్తృతంగా కల్పించే లైఫ్ స్కిల్స్ ఇంటర్మీడియట్ వృత్తివిద్య కళాశాలను మన జగ్గ య్యపేటలో ప్రధమంగా ఏర్పాటు చేయటం ఈ ప్రాంత విద్యార్థులకు సువర్ణ అవకాశమని తెలిపారుఈ ప్రాం తంలో ఎక్కువగా పరిశ్రమల కేంద్రీకృతం అవ్వడం వ లన మరియు బాలికలకు ఉపాధి అవకాశాలను వి స్తృతం చేయడం కోసం ఏర్పాటుచేసిన ఈ కళాశాల యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు ఈ కా ర్యక్రమంలో కళాశాల ప్రతినిధులు రంగాపురం నర సింహారావు,పెనుగొండ వెంకటరాజీవ్ ,తంగెళ్ల వెంకటే శ్వరరాజు, జల్లా తిరుపతిరావు శ్రీరామ్ సుబ్బారావు తదిత రులు పాల్గొన్నారు.

## చెత్త సేకరణ డబ్బాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



వీరులపాడు జూన్ 14 ప్రజాపాలన ప్రతినిధి: మండ లంలోని జమ్మవరం గ్రామంలో గ్రామపంచాయతీ ఆ ధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్ర మంలో భాగంగా మూడు రంగుల చెత్త సేకరణ డ బ్బాలను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రజలకు పంపిణీ చేశారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల జీవన ప్రమాణా లు, ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు స్వచ్ఛ భారత్ కార్యక్రమంతో పాటు ఆంధ్రప్రదేశ్‌ను స్వచ్ఛంగా తీర్చి దిద్దేందుకు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం చ ర్యలు చేపట్టిందన్నారు. ఇందుకోసం చెత్తను ఇంట్లోనే సేకరించేందుకు ప్రతి ఇంటికీ చెత్త డబ్బాలు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు.పరిశుభ్రతలో రాష్ట్రాన్ని దేశంలో ఆదర్శంగా నిలబెట్టేందుకు పట్టణాలు, నగరాలను బి న్ ఫ్రీ, లిట్టర్ ఫ్రీ, గార్బేజ్ ఫ్రీగా మార్చే ప్రణాళికలను అ మలు చేస్తున్నట్లు తెలిపారు. గృహాల్లోనే తడి, పొడి, ప్రమాదకర (నాప్‌కిన్స్, సిరంజిలు, గ్లౌజ్‌లు, ఎలక్ట్రికల్ వ్యర్థాలు) చెత్త వేరు చేసేలా ప్రజలకు పారిశుద్ధ్య సి బ్బంది అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కా ర్యక్రమంలో ఎంపీపీ కోటేరు లక్ష్మీ ముత్తారెడ్డి, జడ్పిటిసి అమర్లపూడి కీర్తి సౌజన్య, శీలం వాసు, మేచర్ల ర మేష్ పాల్గొన్నారు

## పత్రికా ప్రకటన

ఇందు మూలముగా యావన్మందికి తెలియచేయునది ఏమనగా నా క్లయింట్స్ అయిన పల్నారు జిల్లా, నరసరావు పేట మండలం, నరసరావు పేట టౌన్, లెనిన్ నగర్, వాస్తవ్యుడు మేడపాటి క్రిష్ణారెడ్డి గారి కుమారుడు వీర వెంకట రామారెడ్డి ఆధార్ నెంబరు 9889 5127 9922 నుండి సమాచారం పొంది తెలియజేయునది ఏమనగా ఈ దిగువ షెడ్యూల దాఖలు ఆస్తిని ది. 04-03-2023న చానా మాణిక్యరావు గారి భార్య చావా సామ్రాజ్యం, పల్లాడు జిల్లా, నరసరావుపేట మున్సిపాలిటీ పాలీష్ నగర్, డోర్. నెం. 12-1-182 - ఆధార్ 7535 1341 3970 గల వారి వద్ద నుండి బిల్ కాంట్రాక్ట్ గా రూ? 9,40,000/- (అక్షరములు తొమ్మిది లక్షల నలభై వేల రూపాయలు)లకు ఖరారు పడి ది. 04-03-2023వ తేదిన విక్రయ అగ్రిమెంట్ ద్వారా రూ? 2,40,000/- (అక్షరముల రెండు లక్షల నలభైవేలు) చెల్లించియున్నారు. కావున ఇందుమూలముగా యవన్మందికి తెలియజేయునది ఏమనగా షెడ్యూల్ దాఖలా ఆస్తి విక్రయమునకు సంబంధించి ఎవరికైన ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల ఈ రోజు నుండి వారం రోజులు లోగా క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరని ఈ ప్రతికా ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

**షెడ్యూలు**

పల్నాడు జిల్లా, నరసరావుపేట రి.డి., డిటో సబ్.డి. ఇలాకా. నరసరావుపేట మండలములోని లింగంగుంట్ల అగ్రహారం గ్రామం తాలూకూ ఆస్తిని, చావా సామ్రాజ్యం స్వార్జితముగా సంపాదించబడి అనగా ది. 05-05-1980వ తేదీన చావా యల్లమంద గారి కుమారుడు కోటేశ్వరరావు గారి వల్ల విక్రయం పొంది నరసరావుపేట జా.స.రి. అ. లో 1వ పుస్తకం 1197 వాల్యూం, పుటలు 231 టు 233. ద. నెం. 1668/1980 రుగా చావా సామ్రాజ్యం పేరుతో విక్రయ రిజిష్టరు కాబడి చావా సామ్రాజ్యం సర్వసంపూర్ణ హక్కులు కలిగి భుక్తమవుతూ ఉన్న లింగంగుంట్ల అగ్రహారం 1209 పట్టా దాఖలా బ్లాక్ సర్వే నెం. 40 రు య. 8-48 ట్లు, అగ్రహారం సర్వే డి.నెం. 200 రు 4-34 ట్లు మింజుమలె విక్రయించిన భూమికి హద్దులు-

తూర్పు : చావా రాములు ఆస్తి హద్దు-

దక్షిణం : తంబళ్ళ సుబ్బారావు ఆస్తి హద్దు-

పడమర : అ 12 లు వెడల్పు గల పంచాయితీ బజారు హద్దు-

ఉత్తరం : బంటుపల్లి పిచ్చయ్య ఆస్తి హద్దు-


ఈ నాలుగు హద్దుల మధ్యన గల య. 0-03ట్లు ఖాళీ స్థలం.

**మార్కాపురం లక్ష్మీనారాయణ అడ్వకేట్**
**ఫోన్: 8896566666, 9700082344.**

## పన్నుపోటుతో వెన్ను విరుస్తున్న జగన్ సర్కార్ - వేములవలస ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి జూన్ 14 : ప న్నుపోటుతో రాష్ట్రంలోని ప్రజల వెన్ను విరిగేలా జగన్ సర్కార్ పరిపాలన కొనసాగుతోందని త్వరలోనే దీనికి చరమగీతం పాడే సమయం ఆసన్నమైందని ఆనందపురం మండలం వేముల వలస ఉపసర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ అన్నారు. రాష్ట్రంలో పన్నుల బాదులతో ప్రజలు సతమతమవుతున్నారని ముఖ్యంగా విద్యుత్ ఛార్జీలు జగన్ సర్కార్ హయాంలో ఎనిమిది సార్లు పెంచి విద్యుత్ వినియోగదారులకు చార్జీల మాత మోహిస్తున్నారని అన్నారు పథకాల పేరుతో లక్షల మందికి లబ్ధి కల్పిస్తున్న అని చెప్పి కోట్ల మందికి వద్ద పన్ను రూపంలో డబ్బు గుంజుకుంటున్నారని తెలిపారు. పథకాల పేరిట రాష్ట్రంలో కొంతమంది లబ్ధిదారులకు నెలకు ఒక్కొక్క కుటుంబానికి సుమారుగా 800 నుండి 1000 రూపాయలు చెల్లించి రాష్ట్రంలో ఉన్న మొత్తం జనాభా నుండి విద్యుత్ బిల్లులు, మద్యం ధరలు, ఇంటి పన్ను, ఇసుక, సిమ్మెంటు రేట్లు, బస్సు చార్జీలు వీటితోపాటు రిజిస్ట్రేషన్ చార్జీలు, పెట్రోల్, డీజిల్ , గ్యాస్ ధరలు, ఫైబర్ నెట్ ధరలు ఆఖరికి ఉప్పు పప్పు వంటి నిత్యం వినియోగించే సామగ్రితో పాటు అన్నిటిపై పన్నుల భారం పెంచి జగన్ సర్కార్ ప్రజల నడ్డి విరుస్తోందని కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ అన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో ఎన్నడు లేని విధంగా చెత్త పై పన్ను, మురుగుదొడ్డి పై పన్ను ఓ టి ఎస్ అనే కొత్త పన్నులు సృష్టించిన ఘనత జగన్ సర్కారుదే అని ఆయన విమర్శించారు. పాఠశాలలో తెరిచిన వెంటనే విద్యాదీవెన, అమ్మ ఒడి, వసతి దీవెన చెల్లిస్తామని చెప్పి ఆ మాటకు తిలోదకాలు ఇచ్చారని అన్నారు. రాష్ట్రంలో చిన్నారుల చదువులు మానేస్తున్నారని జాతీయ సగటుకంటే రాష్ట్రంలోనే ఎక్కువ డ్రాపౌంట్స్ ఉన్నాయని, విద్యావ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం బ్రస్టుపట్టిస్తోందని కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ విమర్శించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జగన్ సర్కార్ కు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని మళ్లీ తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడం తథ్యం అని కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ అన్నారు%ా.!!!

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
గురువారం 15, జూన్ 2023

# అరబ్‌ల ఆదర్శ సంక్షేమం

సంపద ఎంత ముఖ్యమో, దాన్ని వినియోగించే విధానం కూడా అంతే ముఖ్యం. కుటుంబం, రాష్ట్రం లేదా దేశం ఏదీ ఇందుకు మినహాయింపు కాదు. నిర్మాణాత్మక కార్యక్రమాలపై డబ్బును ఖర్చు చేస్తే భవిష్యత్తు బంగారమవుతుంది. స్వార్థ, తక్షణ ప్రయోజనాల కొరకు ఖర్చు చేస్తే ముందున్నది కష్టకాలమే అవుతుంది. ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించడం పాలకుల బాధ్యత. అందరినీ అభివృద్ధిలో భాగస్వాములుగా చేయడం ద్వారా జాతి సంపదను సమతుల్యంగా అభివృద్ధి చేస్తే సత్ఫలితం ఉంటుంది. ఈ విషయంలో ప్రజల చేత ప్రజల కొరకు ఎన్నికయిన మన ప్రజాప్రతినిధులు గల్ఫ్ అరబ్బు దేశాల రాచరిక పాలకుల నుంచి చాలా విషయాలు నేర్చుకోవల్సి ఉంది. అర్ధ శతాబ్ది క్రితం వరకు తినడానికి సరైన తిండి లేక పేదరికం అనుభవించిన అరబ్బు రాజ్యాలు నేడు సంపన్న దేశాలుగా వర్ధిల్లుతున్నాయి. కారణమేమిటి? పాలకులు అనుసరిస్తోన్న నిర్మాణాత్మక అభివృద్ధి, సంక్షేమ విధానాలే, సందేహం లేదు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ అధికార సాధనకు ఏకైక మార్గం ఎన్నికలు. ఈ దృష్ట్యా అధికారంలో ఉన్న రాజకీయ నేతలు ప్రజల సొమ్ముతో అమలుపరుస్తోన్న సంక్షేమ పథకాలు దశ, దిశ తప్పుతున్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాలలో సంక్షేమం పేరిట ప్రకటిస్తున్న వివిధ పథకాల తీరుతెన్నులను పరిశీలించండి. కలవరం కలిగించడం లేదూ?! విదేశాలలో నివసిస్తున్న సంపన్న ప్రవాసులకు కూడా వర్తిస్తున్న రైతుబంధు, ధార్మిక యాత్రలకు వెళ్ళే ధనికులకు సైతం ఆర్థిక సహాయం చేయడం మొదలైన వాటిని గమనిస్తే మన సంక్షేమ విధానాలు ఏ విధంగా దుర్వినియోగమవుతున్నాయో అవగతమవుతుంది. అప్పులు చేసి లేదా భూములు విక్రయించి 'అభివృద్ధి' పనులు, 'సంక్షేమ' కార్యక్రమాలు అమలుపరుస్తున్నారు. నిజానికి ఇవి ప్రజల్లో సోమరితనాన్ని పెంపొందిస్తున్నాయి. అయినా పాలకులు ఆ 'సంక్షేమ' కార్యక్రమాలను కొనసాగిస్తుండడం దిగ్భ్రాంతి కలిగిస్తుంది. ప్రజలు సైతం క్రమేణా అలాంటి సంస్కృతికి అలవాటుపడడం అంతకంటే ఎక్కువ బాధాకరం. ఇంతకూ అభివృద్ధి అయినా, సంక్షేమం అయినా ఎవరి కోసం? ప్రజల కోసమే కదా. మరి అవి ప్రజాహితంగా ఉండొద్దూ? ఈ అంశాన్ని అర్థం చేసుకోవాలంటే గల్ఫ్ దేశాలలో వాటి పూర్వపరాలను పరిశీలించాలి. ఈ దేశాలలో ప్రభుత్వాలు రాయితీగా అందించే ఒక్క దినార్ కూడా దుర్వినియోగం కాదు. ఇది వాస్తవం, అతియోశక్తి కాదు. గల్ఫ్ దేశాలలో వివాహాలకు నిధుల లేమి ఒక ప్రధాన సమస్య. ఇస్లాంలో మహెర్ అనే ఒక వైవాహిక సంప్రదాయం ఉన్నది. దాని ప్రకారం పెళ్ళి చేసుకొనే సందర్భంగా వరుడు, కాబోయె తన భార్యకు మహెర్ అంటే కన్యాశుల్కం చెల్లించవల్సి ఉంటుంది. స్వంత ఇల్లును సమకూర్చుకోవడం అనేది అన్ని దేశాలలో ఉన్న సమస్యే. ఈ సమస్య గల్ఫ్ దేశాలకు వచ్చేసరికి భారత్‌లో కంటే తీవ్ర స్థాయిలో ఉంది. జనాభాలో అత్యధిక శాతం మందికి స్వంత ఇళ్ళు లేవు. మహెర్‌కు, సొంత గృహాన్ని ఏర్పాటు చేసుకునేందుకు సహాయం చేయమని అరబ్బులు తమ పాలకులను అడగడం పరిపాటి. అదే విధంగా రుణమాఫీ. ప్రపంచంలో కెల్లా అత్యధికంగా చమురు ఉత్పత్తి చేసే కువైత్ దేశంలో రుణ మాఫీ కొరకు ప్రజలు చాలా ఏళ్ళుగా కోరుతున్నారు. వారి చిరకాల అభ్యర్థనను కువైత్ ప్రభుత్వం అసలు పరిగణనలోకి తీసుకోవడం లేదు. పొరుగున ఉన్న సౌదీ అరేబియాలోని మక్కాకు హజ్ లేదా ఉమ్రా యాత్ర చేయడానికి వెళ్ళే భక్తులకు సైతం అరబ్ ప్రభుత్వాలు ఒక్క పైసా సహాయం చేయవు. గల్ఫ్ దేశాలు తమ అపార చమురు సంపాదనతో ప్రపంచ అగ్ర రాజ్యాల ఆర్థిక వ్యవస్థలను పరోక్షంగా శాసిస్తున్నాయి. కనుక, ఈ ధనిక దేశాలకు తమ ప్రజల సాధారణ చిరు కోరికలు తీర్చడం పెద్ద కష్టమేమీ కాదు. అయితే వాటిని పాలకులు ప్రోత్సహించరు. ఆ అభీష్టాలను తీర్చితే ప్రజలలో సోమరితనం పెరిగి, ఇంకా ఎక్కువగా విదేశీ ఉద్యోగులు, కార్మికులపై ఆధారపడతారని గల్ఫ్ రాజ్యాల రాచరిక పాలకులు భావిస్తున్నారు. భవిష్యత్తులో చమురు ఆదాయం తగ్గిన తర్వాత కూడ ప్రజలలో ఆర్థిక క్రమశిక్షణకు ప్రజలు కట్టుబడి ఉండాలని గల్ఫ్ పాలకులు ప్రగాఢంగా ఆకాంక్షిస్తున్నారు. ఎవరికి వారు స్వంతంగా ఎదగాలని కోరుకుంటున్నారు. తమంతట తామే అన్నిటినీ సమకూర్చుకునే విధంగా తమ ప్రజలను సంసిద్ధులను చేసేందుకే గల్ఫ్ పాలకులు ప్రాధాన్యమిస్తున్నారు. ఈ దిశగా వారిని వ్యూహాత్మకంగా తీర్చిదిద్దుతున్నారు. కాబోయే భార్యకు కన్యాశుల్కం చెల్లించే స్తోమత లేని యువకుడు ఉన్నత విద్యనభ్యసించడానికి అమెరికాకు వెళ్లదలుచుకుంటే అతడికి తక్షణమే ప్రభుత్వం నుంచి అన్ని విధాల ఆర్థిక సహాయమందుతుంది. ఆ విద్యార్థులు వివాహితులు అయితే కుటుంబ సమేతంగా వారు పాశ్చాత్య దేశాలలో తమ విద్యనభ్యసించే కాలంలో అక్కడ వారికి నివాస వసతి కల్పిస్తారు. సెలవులలో స్వదేశానికి వచ్చి వెళ్ళడానికి ఉచిత విమాన టిక్కెట్లు, ఫోన్ రోమింగ్ సదుపాయం సైతం కల్పిస్తారు. ప్రపంచ స్థాయి అగ్రశ్రేణి వైద్య సేవలను ప్రజలకు అందిస్తారు. ఒకవేళ స్థానికంగా చికిత్స అందుబాటులో లేకుంటే ప్రభుత్వ ఖర్చుతో వారికి విదేశాలలో వైద్య సేవలు సమకూరుస్తారు. ఉద్యోగ కల్పనలో యువతకు ప్రాధాన్యమిస్తారని మరి చెప్పనవసరం లేదు. తరతమ భేదాలు లేకుండా తమ ప్రజలు అందరికీ విద్యా, వైద్య సదుపాయాలు సమకూర్చుతూ ఉపాధి, ఉద్యోగ కల్పనకు గల్ఫ్ దేశాల పాలకులు ప్రథమ ప్రాధాన్యమిస్తారు. రైతు బంధు, దళిత బంధు, బిసి బంధు లేదా జగనన్న అమ్మ ఒడి తరహా ఉచిత తాయిలాలకు ఈ దేశాలలో ఆస్కారం లేదు. మరి అరబ్ ప్రజల ఆర్థిక స్థితిగతులు చాలా మెరుగ్గా ఉండడంలో ఆశ్చర్యమేముంది?

# పరిశోధనలో అమెరికా, ఐరోపాలను వెనక్కు నెట్టిన చైనా !



పరిశోధన–అభివృద్ధి రంగంలో 2022లో అమెరికా 660 బి.డాలర్లు ఖర్చు చేయగా జిడిపిలో అది 2.6 శాతం. అదే చైనా 556 (3.1), జపాన్ 194 (3.4), భారత్ 159 (0.56) బి.డాలర్లు ఖర్చు చేస్తున్నట్లు వికీపీడియా వెల్లడించింది. ఇజ్రాయెల్, దక్షిణ కొరియా జిడిపిలో 5.9, 5 శాతాల చొప్పున అగ్రస్థానంలో ఉన్నాయి. అందుకే పిండి కొద్దీ రొట్టె అంటారు. ప్రకృతి విజ్ఞానం (నేచురల్ సైన్స్)లో అమెరికాను వెనక్కు నెట్టి చైనా ప్రథమ స్థానానికి వచ్చిందన్నది ఒక నివేదిక. "మేలుకో అమెరికా : నవకల్పన ఉత్పత్తిలో అమెరికాను అధిగమిస్తున్న చైనా" అనే శీర్షికతో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ (ఐటిఐఎఫ్) ఒక నివేదికలో హెచ్చరించింది. "చైనా నకిలీ సైన్సు పరిశ్రమ" అంటూ ఫైనాన్షియల్ టైమ్స్ పత్రిక ఒక పెద్ద నింద మోపింది. ఇవన్నీ ఇటీవల చైనా గురించి వచ్చిన విశ్లేషణలు, వార్తలకు సంబంధించిన అంశాలు. ప్రకృతి విజ్ఞానంలో చైనా తొలిసారిగా అమెరికాను అధిగమించి ఒకటవ స్థానంలో ఉన్నట్లు నేచర్ ఇండెక్స్ పేర్కొన్నది. అగ్రశ్రేణి పత్రికల్లో 2022 సంవత్సరంలో ప్రచురితమైన పరిశోధనా పత్రాల ఆధారంగా ఈ సూచికను రూపొందించారు. ఎనభై రెండు పత్రికల్లో చైనాకు చెందిన వారు సమర్పించిన పత్రాలు 19,373 కాగా అమెరికా నుంచి వచ్చినవి 17,610 ఉన్నాయి. ఏ దేశానికి చెందిన వారైనా ఏ దేశం నుంచి పత్రాలను సమర్పిస్తే వాటిని ఆ దేశాల ఖాతాలో వేస్తారు. ప్రకృతి విజ్ఞాన పరిశోధనా పత్రాల సమర్పణలో చైనా, అమెరికా, జర్మనీ, బ్రిటన్, జపాన్ మొదటి ఐదు స్థానాల్లో ఉండగా మన దేశం పదవ స్థానంలో ఉంది. భౌతిక, రసాయన శాస్త్ర పరిశోధనల్లో 2021లో చైనా మొదటి స్థానంలో ఉంది. తాజా సమాచారాన్ని పరిశీలించినపుడు భూమి, పర్యావరణ శాస్త్రాలలో కూడా తొలిసారిగా అమెరికాను వెనక్కు నెట్టి చైనా ముందుకు వచ్చింది. గత ఏడాది వివరాలను పరిశీలించినపుడు ప్రపంచ అగ్రశ్రేణి 50 పరిశోధన ఉత్పాదక సంస్థలలో చైనా సైన్సెస్ అకాడమీ ఒకటవదిగా ఉండగా మొత్తం 19 చైనా సంస్థలు, విశ్వవిద్యాలయాలు ఆ జాబితాలో ఉన్నాయి. 2010 నుంచి జాతీయ సమతూకంలో మార్పు ఉన్నట్లు నేచర్ ఇండెక్సు ప్రకటన పేర్కొన్నది. 2018–2020 సంవత్సరాలలో ఉటంకించిన అగ్రశ్రేణి ఒక శాతం పరిశోధనా పత్రాలలో అమెరికా కంటే చైనావే ఎక్కువగా ఉన్నట్లు సైన్సెస్ మరియు టెక్నాలజీ జపాన్ జాతీయ సంస్థ 2022 నివేదిక పేర్కొన్నది. నిజానికి 2018లోనే మొత్తం పరిశోధనా పత్రాల సమర్పణలో అమెరికా, ఐరోపాను వెనక్కు నెట్టి చైనా ముందుంది. 2018 నుంచి 2020 వరకు ప్రపంచ శాస్త్ర పత్రాలలో 23.4 శాతంతో చైనా అగ్రస్థానంలో ఉంది. ప్రస్తుతానికి జీవ శాస్త్ర రంగంలోనే అమెరికా అగ్రస్థానంలో కొనసాగుతోంది. అమెరికా ఎన్నో శతాబ్దాలు ముందుండి పరుగులు పెడుతుంటే చైనా ఇటీవలనే నడక ప్రారంభించింది. అందుకే ఇప్పటికీ అమెరికా, ఇతర పశ్చిమ దేశాలు కొన్ని రంగాలలో ముందున్నాయి. నోబెల్ బహుమతులను కొలబద్దగా తీసుకుంటే 403తో అమెరికా, 137తో బ్రిటన్, 114తో జర్మనీ మొదటి మూడు స్థానాల్లో ఉండగా చైనా తొమ్మిదితో 23వ స్థానంలో ఉంది. 2015లో పశ్చిమ దేశాల సైన్సు పత్రికలలో చైనా పరిశోధనా పత్రాలు కేవలం ఏడున్నర వేలు మాత్రమే ప్రచురణకు నోచుకోగా అమెరికా నుంచి 21 వేల వరకు ఉన్నాయి. 2020 అమెరికా పత్రాలు స్వల్ప తేడాతో స్థిరంగా ఉండగా తరువాత తగ్గటం ప్రారంభమైంది. మరోవైపున అచిర కాలంలోనే చైనా దాన్ని అధిగమించింది. పశ్చిమ దేశాల పరిశోధనా సంస్థలు కొన్ని రంగాలలో తప్పనిసరైతే తప్ప చైనా లేదా మరొక వర్ధమాన దేశంతో సహకరించటం లేదన్నది తెలిసిందే. కొత్తవాటిని కనుగొనటం కాకుండా ఉన్నవాటిని కాపీ కొడుతుందని ఇప్పటికీ చైనా గురించి చెప్పేవారు మనకు కనిపిస్తారు. అదే నిజమైతే మిగిలిన దేశాలకూ అలాంటి అవకాశం ఉన్నట్లే, మరి అవెందుకు ఆ పని చేయటం లేదు ? మన దేశంలో దొంగ డిగ్రీలు, చివరికి పిహెచ్‌డి థీసిస్‌లను కూడా కొనుక్కొని పట్టాలు పొందవచ్చు కనుక అనేక మంది చైనా గురించి జరుగుతున్న ప్రచారాన్ని నమ్మటంలో వింత లేదు. వాషింగ్టన్ డి.సి కేంద్రంగా పని చేస్తున్న ఐటిఐఎఫ్‌కు చైనా మీద ఎలాంటి ప్రత్యేక అభిమానం ఏమీ ఉండదు, అది అమెరికా లోని ఒక స్వచ్ఛంద సంస్థ. ఈ ఏడాది జనవరిలో విడుదల చేసిన నివేదికలో అమెరికా పాలక వర్గానికి ఒక హెచ్చరిక చేసింది. చైనాను ఒక నవకల్పన దేశానికి బదులు అనుకరించేది అని తక్కువగా అంచనా వేస్తే తనకు తానే ఆపద కొనితెచ్చుకున్నట్లు అవుతుందని పేర్కొన్నది. 2020 నాటికి అంతర్జాతీయ పేటెంట్ కుటుంబాల (అమ్మా, నాన్న, పిల్లలు కుటుంబం అన్నట్లే, ఒక పేటెంట్ దానికి అనుబంధంగా పేటెంట్లు ఉండటాన్ని కూడా కుటుంబంగా పరిగణిస్తారు) సంఖ్య అమెరికా కంటే చైనాకు చెందినవి ఐదు రెట్లు ఉన్నట్లు చెప్పింది. నవకల్పనలో అమెరికా ఆధిపత్యాన్ని పునరుద్ధరించాలని విధాన నిర్ణేతలకు సూచించింది. మేడిన్ చైనా 2025 వ్యూహం ప్రకారం ఆ దేశం ముందుకు పోతున్నదని కూడా చెప్పింది. పరిశోధనా రంగంలో సాధిస్తున్న ప్రగతిని పేర్కొంటూ 2010లో ఐరోపా సమాఖ్య ప్రకటించిన పరిశోధన–అభివృద్ధి రంగంలో పెట్టుబడుల సూచికలో 1,400 కంపెనీలకు గాను 19 చైనా కంపెనీలుండగా 2020 నాటికి 278కి పెరగ్గా ఇదే కాలంలో అమెరికా సంస్థలు 487 నుంచి 449కి తగ్గాయి. సైన్స్, ఇంజనీరింగ్ పరిశోధనా పత్రాలు 2020లో 7,42,000 కాగా అవి అమెరికా కంటే 123.7 శాతం ఎక్కువని ఐటిఐఎఫ్ పేర్కొన్నది. పేటెంట్ల లైసెన్సు ద్వారా వచ్చే రాబడిలో అమెరికా ఎంతో ముందుంది. చైనాకు 2016లో అమెరికాకు వచ్చే రాబడిలో కేవలం రెండు శాతమే రాగా 2020 నాటికి 12 శాతానికి పెరిగిందని ప్రపంచ బ్యాంకు సమాచారం వెల్లడించింది. సూపర్ కంప్యూటర్లలో 2020 నాటికి 500 అగ్రశ్రేణి వ్యవస్థలకు గాను చైనాలో 214 ఉండగా అమెరికా 113 మాత్రమే ఉన్నాయి. పారిశ్రామిక రోబోల వినియోగంలో 2010 అమెరికాతో పోలిస్తే పదికి ఒకటి ఉండగా ఇప్పుడు అమెరికాతో సమంగా ఉన్నాయి. గణనీయ పురోగతి ఉన్నప్పటికీ చైనా ఎదుర్కొంటున్న సమస్యలను కూడా ఐటిఐఎఫ్ పేర్కొన్నది. ఎలక్ట్రిక్ బ్యాటరీలు, హైపర్‌సోనిక్, 5జి, 6జి, నానో స్కేల్ మెటీరియల్స్, సింథటిక్ బయాలజీ వంటి కొన్ని రంగాలలో తిరుగులేనిదిగా ఉన్న చైనా 44 సాంకేతిక పరిజ్ఞానాల్లో 37లో ముందున్నదని ఆస్ట్రేలియన్ స్ట్రాటజిక్ పాలసీ ఇన్‌స్టిట్యూట్ అనే మేథో సంస్థ 2022 నివేదికలో పేర్కొన్నది. మిగిలిన ఏడింటిలో అమెరికా ముందున్నట్లు తెలిపింది. ప్రపంచంలోని పది అగ్రశ్రేణి పరిశోధనా సంస్థలు చైనాలో ఉన్నాయని, అమెరికా కంటే తొమ్మిది రెట్లు పరిశోధనా పత్రాలను అవి రూపొందిస్తున్నట్లు, సీ జిన్‌పింగ్, అంతకు ముందున్న నేతల మార్గదర్శకత్వంలో ఈ కృషి కొనసాగుతున్నదని పేర్కొన్నది. అణ్వాయుధాలను మోసుకుపోగల హైపర్ సోనిక్ క్షిపణులను 2021లో పరీక్షించిన తీరును చూసి అమెరికా గూఢచార సంస్థలు ఆశ్చర్యపడనవసరం లేదని, గడచిన ఐదు సంవత్సరాలలో ప్రపంచంలో పెద్ద ప్రభావం కలిగించే మొత్తం పరిశోధనా పత్రాల్లో 48.49 శాతం ఒక్క చైనా నుంచే ఉన్నట్లు ఆస్ట్రేలియన్ సంస్థ పేర్కొన్నది. పరిశోధనల్లో వివిధ దేశాల మధ్య సహకారం కొత్తదేమీ కాదు. సహకరించిన వారెవరైనా ఏ దేశానికి చెందిన వారు పరిశోధనా పత్రాన్ని సమర్పిస్తే దాన్ని ఆ దేశ ఖాతాలో వేస్తారు. చైనా నుంచి వస్తున్న పరిశోధనా పత్రాలు ఇతరుల సహకారంతో సమర్పిస్తున్నవని కొందరు చైనాను తక్కువ చేసి చూపేందుకు చూస్తున్నారు. రెండవది చైనా తమ పరిశోధన అంశాలను తస్కరిస్తున్నారని నిందిస్తున్నారు. మన దేశంతో సహా అనేక దేశాల సంప్రదాయ విజ్ఞానాన్ని అమెరికా, ఐరోపా దేశాలు అపహరించి తమ పేరుతో మేథో సంపత్తి హక్కులు పొందాయి. అందుకు ఒక చక్కటి ఉదాహరణ మన దేశం నుంచి ఇతర ప్రాంతాలకు విస్తరించినట్లు చెబుతున్న పసుపు మీద అమెరికా పేటెంట్ హక్కు దఖలు పరచుకుంది. దాని మీద మన దేశం చట్టబద్ధమైన పోరాటం చేసి విజయం సాధించింది. ఇలాంటి అవకాశం ఏ దేశానికైనా ఉంది. కొందరు ఆరోపిస్తున్నట్లు చైనా కూడా అలాంటి పని చేస్తే దాన్ని కూడా కోర్టులకు లాగవచ్చు. ఎవరి విజ్ఞానాన్ని వారు పరిరక్షించుకోవచ్చు. విద్యుత్ బల్బును కనుగొన్నది ఎవరని అడిగితే ఠకీమని చెప్పే జవాబు థామస్ ఎడిసన్ అని వస్తుంది. కానీ ఎడిసన్ కంటే ముందే అనేక మంది దాని మీద పరిశోధనలు చేశారు, బల్బులను రూపొందించారు. దాని కొనసాగింపుగా ఎడిసన్ తన పరిశోధనలను జోడించి ఆ బల్బును వాణిజ్యపరంగా అందరికీ అందుబాటులోకి తెచ్చేందుకు అనుసరించిన క్రమం గురించి పేటెంట్ పొందాడు. దాంతో పేరు అతనికి వచ్చింది. ఆ పరిశోధనలో అనేక మంది ఎడిసన్‌కు సహకరించారన్నది గమనించాలి. మరొకరెవరూ తదుపరి పరిశోధనలు చేయకూడదు, ఎడిసన్ లేదా అతని వారసులు మాత్రమే చేయాలంటే ఈ రోజు ఇన్ని రకాల బల్బులు వచ్చి ఉండేవి కాదు. పరిశోధనలకు మూలం అంతకు ముందున్న తరాల విజ్ఞానమే అన్నది తెలిసిందే. చైనా శాస్త్రవేత్తల పరిశోధనల్లో పెద్దగా పస ఉండదు, నాసిరకం, ఇతరులు చేసిన వాటిని అటూ ఇటూ మార్చి నూతన పరిశోధనల పేరుతో సమర్పిస్తున్నారు, ఒకే వనరు నుంచి కాపీ పరిశోధనలు వస్తున్నాయి, ఇతరులు బొమ్మలను మరో కోణంలో కొత్తవిగా చూపుతున్నారు అనే ఆరోపణలు చేస్తున్నారు కొందరు. చైనాలో ఉన్న అవినీతిని తొలగించేందుకు ఎలాంటి కఠిన శిక్షలను అమలు చేస్తున్నారో తెలిసిందే. పరిశోధనా రంగంలో ఉన్నవారు కూడా అవినీతికి పాల్పడితే వారి నుంచి వచ్చిన వాటిని అంతర్జాతీయ సమాజం పక్కన పెట్టవచ్చు. పరిశోధనలను ప్రోత్సహించే క్రమంలో ప్రచురించిన పత్రాల ప్రాతిపదికన చైనా ప్రభుత్వం ప్రోత్సాహకాలు ప్రకటించిన కారణంగా కొందరు అవినీతికి పాల్పడి ఉండవచ్చు తప్ప మొత్తంగా నకిలీ అనే వారిని చేసేదేమీ లేదు. ఇప్పుడు అలాంటి ప్రోత్సహకాలను నిలిపివేసింది. అక్కడ జరుగుతున్న అభివృద్ధి వాస్తవం, సాధిస్తున్న అద్భుతాలు నిజం. ఈ పూర్వ రంగంలో చైనా మీద బురద జల్లేందుకు కుహనా శాస్త్ర పరిశ్రమ పేరుతో వారినీ వీరిని ఉటంకించి ఫైనాన్సియల్ టైమ్స్ ఒక కథను అల్లింది. చైనాదంతా బోగస్ అని అమెరికా ఇతరులను నమ్మించేందుకు ప్రచారం చేయవచ్చు తప్ప దాన్ని వారే నమ్మటం లేదు. చైనాతో పోటీని తట్టుకొనేందుకు వచ్చే పది సంవత్సరాల్లో శాస్త్ర పరిశోధనలకు రెండు వందల బిలియన్ డాలర్లను అధ్యక్షుడు జో బైడెన్ నిధుల మంజూరు చేసేవాడే కాదు. ఇంతవరకు ప్రపంచంలో చైనా గురించి చేసినన్ని తప్పుడు ప్రచారాలు మరొక దేశం గురించి లేవంటే అతిశయోక్తి కాదేమో! ఎవరు అవునన్నా కాదన్నా చైనా నేడు సాంకేతిక, ఆర్థిక రంగాల్లోనే కాదు, శాస్త్ర రంగంలో కూడా అమెరికా, ఇతర పశ్చిమ దేశాలను సవాలు చేస్తూ ముందుకు పోతోంది. అది కూలిపోవాలి, పేలిపోవాలని ఎన్ని దుష్ట కోరికలు కోరుకున్నప్పటికీ, కూలుతుందని తేదీలు, సంవత్సరాలను ఉటంకించినప్పటికీ అలాంటి జాడలేమీ లేవు. అనేక రంగాలలో ముందుకు పోవటానికి జనానికి జవాబుదారీగా ఉండే కమ్యూనిస్టు భావజాలం కలిగిన శక్తులు అక్కడ అధికారంలో ఉండటమే కారణం. దోపిడీ లేని మరో సమాజ నిర్మాణం సాధ్యమే అని నిరూపించేందుకు కమ్యూనిస్టులు ముందుకు పోతుండగా అడ్డుకొంటున్న ప్రతిసారీ ఆటంకాలను అధిగమించి ముందుకు పోతున్నది. ఆ క్రమంలో ఉన్న లోపాలను చైనా ప్రభుత్వం, పార్టీ కూడా దాచుకోవటం లేదు. వాటిని అధిగమిస్తూ, అందుకు పాల్పడిన వారిని కఠినంగా అదుపు చేస్తూ జగన్నాథ రథం ముందుకు పోతున్నది. పరిశోధన–అభివృద్ధి రంగంలో 2022లో అమెరికా 660 బి.డాలర్లు ఖర్చు చేయగా జిడిపిలో అది 2.6 శాతం. అదే చైనా 556 (3.1), జపాన్ 194 (3.4) భారత్ 159 (0.56) బి.డాలర్లు ఖర్చు చేస్తున్నట్లు వికీపీడియా వెల్లడించింది. ఇజ్రాయెల్, దక్షిణ కొరియా జిడిపిలో 5.9, 5 శాతాల చొప్పున అగ్రస్థానంలో ఉన్నాయి. అందుకే పిండి కొద్దీ రొట్టె అంటారు.

# శిథిలమే శిఖరం

రాలి పడిపోయిన పువ్వు నిజమే చెబుతుంది
విత్తనమై మొలకెత్తి అందరికీ చలువ నీడనిస్తానని
ఎండిపోయిన బీడుపొలం కాలానికై ఎదురుచూస్తుంది
పచ్చనిపంటనై పదిమందికి ఆసరా అవుతానని
ముళ్ళబాటన పరుచుకున్న పల్లేరులు హామీ ఇస్తున్నవి
పల్లెపల్లెన పూలబాటలై పదిమందిని పలకరిస్తానని
ఎడారిని తలపించిన తెలంగాణ మాగాణం వాగ్దానం చేస్తుంది
పసిడి సిరులను కురిపించే ధాన్యాగారమవుతానని
వట్టిపోయి నెర్రెలిచ్చిన చెరువులు నవ్వుతూ సమాధానమిచ్చినవి
రైతులు పండించే పంటలకు నిత్యం ఆదరువు అవుతామని
నీళ్ళు పల్లాలకే కాదు ఎత్తుకు
పరుగెత్తుతాయని తెలంగాణ సాక్ష్యమిచ్చింది
గాయపడిన దేహం ఒంటరితనాన్ని అనుభవిస్తుంది
ఆగామి వసంతంలో ఉత్సాహంతో పరవళ్ళు తొక్కుతానని
అస్తమించిన సూర్యుడు పహారా కాస్తూనే ఉంటడు
ఉషాకిరణంలా నిత్యం శుభోదయమై ప్రభవిస్తానని
శిథిలమైపోయిన తెలంగాణ లక్ష్యానికై పోరాడింది
శిఖరాయమానమై తొలిపొద్దును పొడుస్తానని
దశాబ్దాల గోసను శాంతితో యుద్ధం చేసింది
అమరుల త్యాగాలతో తెలంగాణ సిద్ధింపజేస్తానని
అరవై ఏళ్ళ కల సాకారమై మన నుదుటన
పచ్చబొట్టయ్యింది ఆత్మగౌరవ ఉద్యమమే
ఊపిరిగా కాలాన్ని ఎదిరించింది
ఇప్పుడు
ఎక్కడా శిథిల రాగాల ఆలాపనలు
వినబడవు మరెక్కడా గాయాల గుర్తులు



దర్శనమియ్యవు ఇపుడు దర్శనమిచ్చేది
నిత్యం ప్రగతికాంతులే
ఇపుడు వెన్నెలై కురిసేది నిత్యం
సంక్షేమపథకాలే తెలంగాణ అడవి
గాచిన వెన్నెల కాదు అడవి
పూచిన పున్నమి వెన్నెల
అడవి పూచిన పున్నమి వెన్నెల

–డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్

## ఉమేష్ వరుణ్ ను అభినందించిన ఎమ్మెల్యే మొండి తోక జగన్ మోహన్ రావు



నందిగామ జూన్ 14 ప్రజాపాలన ప్రతినిధి:ఏపీ ఎంసె ట్ ఫలితాలలో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన పట్ట ణా నికి చెందిన విద్యార్థి చల్లా ఉమేష్ వరుణ్ ను శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్ర త్యేకంగా అభినందించి, శాలువతో సత్కరించారుఅ నంతరం విద్యార్థి తల్లిదండ్రులు చల్లా విశ్వేశ్వరరావు- దేవకీదేవి దంపతులను ప్రత్యేకంగా అభినందించి, శు భాకాంక్షలు తెలిపారుఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పట్టణానికి చెందిన విద్యార్థి ఏపీ ఎంసెట్ ఫ లితాలలో స్టేట్ మొదటి ర్యాంకు సాధించడం హర్షణీ యమని, ఇదే విద్యార్థి గత నెలలో ప్రకటించిన తెలం గాణ ఎంసెట్ ఫలితాలలో స్టేట్ 3 వ ర్యాంకు సాధిం చడం కూడా జరిగిందని తెలిపారుతమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా విద్యార్థి చదువుల్లో రాణిం చటం అభినందనీయమన్నారు. చదువు పట్ల ఎంతో ఆసక్తి, ఏదో సాధించాలనే తపన, శ్రమ, పట్టుదల ఉం టేనే ఇటువంటి ర్యాంకులు సాధించడం సాధ్యమవు తుందన్నారు. విద్యార్థి ఉమేష్ వరుణ్ కు బంగారు భవిష్యత్తు ఉంటుందని, భవిష్యత్తులో మరిన్ని ఉన్న త శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు .. స్టేట్ ఫస్ట్ ర్యాంక్ వంటి సాధించిన ఉమేష్ వరణ్ ను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులందరూ కూ డా చదువుల్లో రాణించాలని సూచించారు ఈ కార్యక్ర మంలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## చల్ల ఉమేష్ వరుణ్ను అభినందించిన తెదేపా నాయకులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య తంగిరాలసౌమ్య



ఆంధ్రప్రదే శ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఎంసెట్ ఫలితాలలో పట్టణానికి చెందిన చల్ల ఉమేష్ వరుణ్ మొదటి ర్యాంకు సాధించటం జరిగింది మొదటి ర్యాంకు సా ధించిన వరుణ్ నుమాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగో పా ల్ తాతయ్య నందిగామ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య విద్యార్థిని అభినందించి శాలువాతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి గొప్ప విజయాలను మన ప్రాంతానికి చెందిన వ్యక్తి సాధించటం గర్వకారణంగా ఉందని అన్నారు ఇతన్ని స్ఫూర్తిగా తీసుకొని మరి కొంతమంది ఇలాంటి ర్యాంకులు సాధించచాలని వారు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఏచూరి రాము తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను




పెనుగంచిప్రోలు జూన్ 14 ప్రజాపాలన ప్రతినిధి: మం డలపరిధిలో ముచ్చింతల గ్రామం నందు గ్రేస్ క్యా న్స ర్ ఫౌండేషన్ వారి సహకారంతో గ్రేస్ సర్వీస్ సొసైటీ హైదరాబాద్ వారి ఉచిత మెడికల్ క్యాన్సర్ స్క్రీ నింగ్ శిబిరాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్ర భుత్వవిప్ సా మినేని ఉదయభాను ప్రారంభించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిషేధిత పొగాకు ఉత్పత్తులు ప్లాస్టిక్ వస్తువుల వినియోగించడం వల్ల క్యాన్సర్ మ హమ్మారి వ్యాప్తి చెందుతుందన్నారు,క్యాన్సర్ బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపా రు.నేడు ముచ్చింతల గ్రామంలో హైదరాబాద్ గ్రేస్ సర్వీస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో రొమ్ము క్యాన్సర్, గొంతు క్యాన్సర్ గర్భాశయం క్యాన్సర్ సంబంధించిన టెస్టులు ఈ ఫౌండేషన్ ద్వారా ఉచితంగా చేస్తారని ,ఈ వ్యాధి లక్షణాలు బారిన ఎవరైనా పడి ఉన్నారే మోనని ముందస్తుగా గుర్తించే విధంగా వైద్య పరీక్షలు కూడా నిర్వహిస్తారన్నారు.సంబంధిత వ్యాధులకు మందులు పూర్తిగా ఉచితంగా అందిస్తారని అని తె లిపారు.ఈ ఫౌండేషన్ అందిస్తున్న సేవలను గ్రామ ప్రజలందరూ ఉపయోగించుకోవాలని కోరారుఈ కా ర్యక్రమంలో గ్రామ సర్పంచ్ జక్కులూరి రాంబాబు, ఎంపీటీసీ బెరోతుల నాగమణి,పెనుగంచిప్రోలు గ్రామ సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి,మండల పార్టీ అధ్య క్షులు వూట్ల నాగేశ్వరరావు,సీనియర్ నాయకులు వే ల్పుల రవికుమార్, మండల సమైక్య అధ్యక్షులు కా కాని పద్మ,మాజీ సర్పంచ్ చెవల రామారావు,పాస్టర్ బి ఎవర్నెస్ట్ పాల్,రేవ జే బర్నబాసు,నాయకులు నూక ల శ్రీనివాసరావు,బెల్లంకొండ స్వామి,కరిసే కరుణాకర్, గుజర్లపుడి వడ్డీ కాసులు తదితరులు పాల్గొన్నారు.

## విద్య ఒక ఆయుధం..:శాసనసభ్యులు డాక్టర్.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



పల్నాడు జిల్లా .నరసరావుపేట. జూన్ 14 (ప్రజా పాలన ప్రతినిధి)ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్య కోసం 60 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ది అని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం విద్యా కానుక కార్యక్రమాన్ని నరసరావుపేటలోని శంకరభారతిపురం హైస్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి క్లాస్ రూమ్ లో డిజిటల్ క్లాస్ రూమ్స్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో సెప్టెంబర్ కల్లా 450 కోట్లతో 3500 డిజిటల్ ప్యానెల్స్ ను ఒక్కొక్క ఛానల్ పదివేల రూపాయల ఖర్చుతో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. డిసెంబర్ 26 జగన్ జన్మదిన సందర్భంగా ఆ రోజు కల్లా ఈ కార్యక్రమాలు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి క్లాస్ రూములు డిజిటల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటు చేస్తున్నట్లు ఆరో తరగతి నుండి డిజిటల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు ముఖ్యమంత్రి జగన్ స్వయంగా పిల్లలకు యూనిఫార్మ్ బూట్లు పుస్తకాలు చూసి ఇస్తున్నాడని అన్నారు. నరసరావుపేట శంకర భారతిపురం జిల్లా పరిషత్ హై స్కూల్ కు నాడు నేడు కార్యక్రమ కింద మూడు కోట్ల రూపాయలు ఇచ్చి స్కూలు రూపురేఖలను మార్చామని అన్నారు. ఇప్పటికే 40 లక్షల మంది విద్యార్థులకు 1000 కోట్ల రూపాయలతో విద్యా కానుక ఏర్పాటు చేశామని తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా జగనన్న ప్రభుత్వం జూన్ నెలలోనే స్కూల్స్ ప్రారంభం రోజునే విద్యార్థులకు విద్యా కానుక ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. పేద కుటుంబాలు ఉన్నత కుటుంబాలు లాగా ఉండాలంటే విద్య అవసరమని అన్నారు. 11 వేల కోట్లతో పాఠశాలలు మార్పులు చేర్పులు చేశామని ఇప్పటికీ 19 వేల కోట్ల రూపాయలు అమ్మఒడి కి ఇచ్చామని జూలై 20 నాటికి నాలుగో విడత అమ్మఒడి కార్యక్రమం 25 కోట్ల రూపాయలు ఇస్తున్నట్లు తెలిపారు. సీఎం జగన్మోహన్ రెడ్డి విద్య కోసం కోట్ల రూపాయల ఖర్చుపెట్టి ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ స్కూలు లాగా తీర్చిదిద్దుతున్నారని అన్నారు.శంకరభారతిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ ని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి. ఈ కార్యక్రమంలో ,జెడ్పీటీసీ చిట్టిబాబు ,షేక్ కార్పొరేషన్ చైర్మన్ షేక్ ఖా ,స్వామి మాస్టర్ ,పొన్నపాటి విజయ్ రెడ్డి , వెంకటరెడ్డి ,ఎమ్ఇఓ ,అధికారులు,టీచర్లు, లిగంగుంట్ల వసూలు వైఎస్ఆర్సీపీ నాయకులు పాల్గొన్నారు.

## యువతకు ఉద్యోగాలు ఎక్కడ జగన్ రెడ్డీ?



నరసాపురం, జూన్ 14 (ప్రజాపాలన ప్రతినిధి) :రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యతో యువత పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతమని పాదయాత్రలో యువతకు ప్రతి సంవత్సరం రెండున్నర లక్షల ఉద్యోగాలకు ప్రకటిస్తానన్న జాబ్ క్యాలెండర్ ఎక్కడ జగన్ రెడ్డీ అని నరసాపురం నియోజకవర్గ టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు తాడివాడ రమేష్ బాబు ప్రశ్నించారు. బుధవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ పొత్తూరి రామరాజు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో తాడివాడ రమేష్ బాబు మాట్లాడుతూ 2019 లో అప్పటి ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో భాగంగా ప్రతి ఇంజనీరింగ్ కళాశాలకు, యువభేరి పేరుతో రాష్ట్రమంతా తిరిగి సభలు నిర్వహించి తనను గెలిపిస్తే రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకొస్తానని తద్వారా లక్షల ఉద్యోగాలు వస్తాయని యువతను నమ్మించి మోసగించి గెలిచిన తర్వాత ప్రత్యేక హోదా, ఉద్యోగాల గురించి మాట్లాడకుండా నేడు నిరుద్యోగుల వెన్ను విరిచారని దీని కారణగా యువత ఉద్యోగాలకు పక్క రాష్ట్రాలకు పోయే పరిస్థితి నెలకొందని ఆయన విమర్శించారు. తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని ప్రజాధనాన్ని లూటీచేసి ఆధనంతో ముఖ్యమంత్రి అయిన జగన్మోహన్ రెడ్డి యువతకు సెంటుభూమి, వాలంటీర్ ఉద్యోగాలు ఇచ్చి వారిని బిచ్చగాళ్లను చేశారని సెంటు భూమి, వాలంటీర్ ఉద్యోగాలు ఇచ్చిన జగన్ రెడ్డి ఎక్కడ, 20 సంవత్సరాల క్రితమే తెలుగువాడి ఆత్మగౌరవాన్ని అంతర్జాతీయ స్థాయిలో నిలిపిన చంద్రబాబు ఎక్కడ అని ఆయన ప్రశ్నించారు. జగన్ అధికారం చేపట్టిన తర్వాత సొంత ప్రయోజనాల కోసం యువత, రాష్ట్ర భవిష్యత్తును తాకట్టు పెట్టారని అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 6 లక్షల 50 వేల ఉద్యోగాలు ప్రత్యక్షంగాను,15 లక్షల ఉద్యోగాలు పరోక్షంగాను కల్పించగా నేడు జగన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత జె టాక్స్ కారణంగా పరిశ్రమలు రాక నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పించలేని దుస్థితిలో జగన్ ప్రభుత్వం ఉందని ఉద్యోగాలు లేని కారణంగా రాష్ట్రంలో నేటి వరకు సుమారు 21వేల మంది నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. 2019లో 4 శాతం ఉన్న నిరుద్యోగశాతం నేటికి 6.6 శాతానికి పెరిగిందని దీనికి కారణం జగన్ ప్రభుత్వం కాదా అని ఆయన ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వ అసమర్థ పరిపాలనను నిలదీస్తూ నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రను చూసి వైసీపీ నేతల వెన్నులో వణుకు మొదలైందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి, టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షుడు తిరుమాని హేమంత్, నియోజవర్గ ప్రధాన కార్యదర్శి పాల శివప్రసాద్, పార్టీ సీనియర్ నాయకులు కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, జక్కం శ్రీమన్నారాయణ, కొల్లు పెద్దిరాజు, కొలచన పద్మ, పెంద్ర శ్రీను, అందే రామకృష్ణ, దొంగ మురళి, తదితరులు పాల్గొన్నారు.

## బ్రెజిల్ పర్యటనలో తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి





ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి :వివిధ అంశాలపై అధ్యయనానికి కేంద్ర మంత్రి ఆధర్వంలో బ్రెజిల్ వెళ్లిన పార్లమెంటరీ కమిటీతిరుపతి పార్లమెంట్ సభ్యులు మద్దిల గురుమూర్తి వివిధ అంశాలపై అధ్యయనానికి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయబడ్డ పార్లమెంటరీ కమిటీలో సభ్యులుగా నియమిపబడ్డారు. ఈ కమిటీ ఆదర్వంలో ఆయన బ్రెజిల్ వెళ్లారు. ఒక కేంద్ర మంత్రి మరియు 9 మంది ఎంపీలతో కూడిన ఈ బృందం రెండు రోజుల క్రితం బ్రెజిల్ చేరుకొన్నారు. ఈ బృందానికి కేంద్ర బొగ్గు గనుల శాఖా మంత్రి అయినటువంటి ప్రహ్లాద్ జోషి నేతృత్వం వహిస్తున్నారు. ఈ పర్యటనలో పలు అంశాలపై అధ్యయనం జరపనున్నారని తెలియవచ్చింది.ముఖ్యంగా ఇండియా బ్రెజిల్ మధ్య సంబంధాలను దృఢ పరచడం,ఆ దేశ పార్లమెంటరీ విధి విధానాలు వారు అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు, వ్యవసాయంలో వారు అవలంబిస్తున్న అధునాతన పద్ధతులను ఈ బృందం అధ్యయనం చేయనుందని ఎంపీ గురుమూర్తి తెలియజేసారు. అలాగే మన రాష్ట్రానికి సంబందించిన ఒంగోలు జాతి గిత్తల ద్వారా ఆ దేశం వాళ్ళు రూపొందించిన సాంకేతికత ద్వారా మన దేశానికనే మెరుగైన మంచి పాల ఉత్పత్తి సాధించారని ఆ టెక్నాలజీపై కూడా ఈ పర్యటనలో అధ్యయనం చేయనున్నాం అని తెలియజేసారు.ప్రజాస్వామ్య దేశాలైన ఇండియా, బ్రెజిల్ వరుసగా భారతదేశం అయిదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ, బ్రెజిల్ 10 వ స్థానంలో ఉన్నాయి కానీ ఫర్ క్యాపిటల్ విషయంలో మన దేశ ఫర్ క్యాపిటల్ రెండు వేల డాలర్లుగా ఉండగా బ్రెజిల్ దేశ ఫర్ క్యాపిటల్ పది వేల డాలర్లుగా ఉందని ఈ అంశంపై కూడా తమ అధ్యయనం ఉండబోతుందని ఆయన తెలియజేసారు.ఈ అధ్యయన కమిటీ బ్రెజిల్ వెళ్లిన సందర్భంగా జరిగిన సమావేశంలో ఆ దేశ ముఖ్యులు అయినటువంటి సెనేటర్ నెల్సిన్హో ట్రేడ్, (బ్రెజిల్ సెనేట్లో బ్రెజిల్ ఇండియా పార్లమెంటరీ ఫ్రంట్ అధ్యక్షుడు) మిస్టర్ రోడ్రిగో పచేకో (బ్రెజిల్ సెనేట్ అధ్యక్షుడు) బ్రెజిలియన్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మిస్టర్ మార్కోస్ పెరీరా మరియు ఫెడరల్ డిప్యూటీ మిస్టర్ వినిసియస్ కార్వాల్హో, ఇండియా-బ్రెజిల్ పార్లమెంటరీ ఫ్రెండ్షిప్ గ్రూప్ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు ఆర్థిక సహాయం అందించిన మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు



బాపట్ల జిల్లా ప్రజా పాలన జూన్ 14నాడు సైనికులుగా దేశ సేవలో నైనా... నేడు మాజీ సైనికులుగా ప్రజా సేవలో నైనా వెనుకాడే ప్రసక్తే లేదు. అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం అందించిన బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు మరియు ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావుబాపట్ల జిల్లా కర్లపాలెం మండల కేంద్రములోని ప్రభుత్వ వైద్యశాల సమీపంలో మొన్న అనగా ఆదివారం అగ్ని ప్రమాదానికి గురై సర్వం కోల్పోయిన చిన్న సన్నకారు రైతు అయినటువంటి కాటూరి నారాయణను మరియు కుటుంబ సభ్యులను బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు మరియు ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు మాజీ సైనికులతో కలిసి పరామర్శించారు. తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ ఎంతో కష్టపడి రైతులు తింటానికి ధాన్యాన్ని, పశువులకు గడ్డిని ఒక చోట ఇంట్లో దాచిపెడతారు అని, మరి ఇలాంటి విపత్కరమైన పరిస్థితుల వలన ధనం, ధాన్యం, బంగారం, ఇల్లు, వాకిలి, పశువుల పాక మరియు గడ్డి వామీ సర్వం అగ్నికి ఆహుతి అవ్వటం చాలా బాధాకరం అని తెలిపారు. కిసాన్ ఆపదలో ఉన్నప్పుడు... జవాన్ గా ఆదుకోవటం మా బాధ్యతగా భావించి నష్ట పోయిన అగ్ని ప్రమాద బాధిత రైతు నారాయణ కుటుంబానికి మా మాజీ సైనికుల అసోసియేషన్ తరపున 25 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మరియు కొంత స్టీల్ వంట పాత్రలు అందించటం జరుగుతుంది అని తెలియ జేశారు. దేశానికి వెన్నెముక లాంటి రైతులకు ఇలాంటి కష్టాలు వచ్చినప్పుడే ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఆదుకోవాలి అని పిలుపునిచ్చారు. కష్టాలలో ఉన్న రైతుకు సహాయం అందించిన సైనికులకు సలాం అని పలువురు కర్లపాలెం గ్రామస్థులు కొనియాడారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం సెక్రెటరీ తోట దుర్గా రావు, సీనియర్ మాజీ సైనికులు జెట్టి జోసెఫ్, సయ్యద్ అఖిల్, రుకమద రావు, కర్రి సుబ్బారావు మొదలగు మాజీ సైనికులు మరియు కర్లపాలెం గ్రామస్థులు పాల్గొన్నారు.

## వేగవంతంగా తాడేరు వంతెన నిర్మాణ పనులు



భీమవరం, జూన్ 14 (ప్రజాపాలన ప్రతినిధి) :తాడేరు వంతెన నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఆయన పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రెండుకోట్ల 30 లక్షల నిధులతో ఈ వంతెన నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగిందని అన్నారు. 1929లో నిర్మించిన ఈవంతెన స్థానంలో తన హయాంలో నూతన వంతెన నిర్మాణానికి నోచుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. రాజకీయాల్లో ప్రజలకు సేవ చేస్తేనే సంతోషం ఉంటుందని పదవులను అలంకారంగా చేసుకోవడం వల్ల ప్రజలకు మేలు జరగదని ఆయన అన్నారు. త్వరలోనే యనమదుర్రు డ్రైనుపై ఉన్న వంతెనలకు కూడా అప్రోచ్ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యే విధంగా ఇప్పటికే రూ.36 కోట్ల నిధులను మంజూరు చేయించామని త్వరలోనే టెండర్ ప్రక్రియ జరుగుతుందని ఆయన తెలిపారు.

## నీట్ ర్యాంకర్ కు ఎమ్మెల్యే గ్రంధి అభినందనలు



భీమవరం, జూన్ 14 (ప్రజాపాలన ప్రతినిధి) :స్థానిక తిరుమల విద్యాసంస్థల్లో చదువుతున్న తోటే జ్యోస్విక్ కృపాకుమార్ కు నీట్ లో ఆల్ ఇండియా18 వ ర్యాంకు రావడం భీమవరానికే కాకుండా ఉభయ గోదావరి జిల్లాలకే ఒక చరిత్రని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. నీట్ 2023 ఫలితాలు బుధవారం విడుదల కాగా తిరుమల విద్యాసంస్థలలో చదువుతున్న కృపా కుమార్ ఆల్ ఇండియా స్థాయిలో18 వ ర్యాంకు సాధించడంపై స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ విద్యార్థిని, తల్లిదండ్రులను, తిరుమల విద్యాసంస్థల యాజమాన్యాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కృపా కుమార్ ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. కృపా కుమార్ కు ఢిల్లీలోని ఎయిమ్స్ లో సీట్ వస్తున్న నేపథ్యంలో ఫల్మనాలజిస్ట్ లక్ష్యం చేసుకోవడం అభినందనీయమని భవిష్యత్తులో కృపాకుమార్ ఈ ప్రాంత వాసులకు వైద్య సేవలు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తిరుమల విద్యాసంస్థ డైరెక్టర్లు శ్రీనివాసవర్మ, సాయిరాజు, విద్యార్థి తల్లిదండ్రులు జ్యోతి, సతీష్ కుమారులు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

## పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి సతీమణి శ్రీమతి ఉమాదేవి




పల్నాడు జిల్లా. నరసరావుపేట .జూన్ 14 (ప్రజా పాలన ప్రతినిధి): రక్త దానం ప్రాణదానంతో సమానం అని పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఐపీఎస్ సతీమణి శ్రీమతి ఉ మాదేవి అన్నారు. బుధవారం పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఐపీఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ రక్త దాతల దినోత్సవం – 2023లి నందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయు ఆవరణలో నిర్వహించిన లిరక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కత్తిరించి జ్యోతి ప్రజ్వలన చేసి " బ్లడ్ డొనేషన్ క్యాంప్ " ను ప్రారంభించిన ఎస్పీ సతీమణి ఉ మాదేవి . ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంస్థ వారు మరియు ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ వారు సంయుక్తంగా ఈ రక్తదాన శిబిరాన్ని చేపట్టినారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తరఫున డాక్టర్ కంజుల జగన్మోహన్ రెడ్డి మరియు ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ తరఫున పల్నాడు జిల్లా డిఎంహెచ్ఓ శోభారాణి హాజరైనారు. ప్రపంచ రక్త దాతల దినోత్సవం – 2023 సంధర్భంగా ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం ఎంతో గొప్పవిషయం. ఈ కార్యక్రమాన్ని ప్రారభించడం చాలా సంతోషంగా ఉందని ఎస్పీ సతీమణి ఉమాదేవి తెలిపారు. రక్తదానం చేయడం అంటే ప్రాణదానం చేయడంతో సమానం కావున ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడటానికి ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి రక్తదానం చేయాలని ఎస్పీ సతీమణి ఉమాదేవి తెలిపారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఐపీఎస్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం జూన్ 14న 'ప్రపంచ రక్త దాతల దినోత్సవం' జరుపుకుంటారు. ఏదయినా ప్రమాదం జరిగినప్పుడు రక్త స్రావం అవుతుంది కావున ఆ సమయంలో వారు కోలుకోవాలంటే రక్తం కావాలి. కానీ కొంత మంది రక్తదానం చేస్తే నీరసం తో పడిపోతారనే భయంతో ముందుకు రావడం లేదు. కానీ మీరు ఇక్కడ ఒకటి ఆలోచించండి. మీరు రక్త దానం చేయడం వలన ఒక ప్రాణం నిలబడుతుంది. రక్తదానం చేసేవాళ్లు ఉంటేనే అత్యవసర పరిస్థితుల్లో ఇంకొకరి ప్రాణం కాపాడొచ్చని తెలిపారు. అలాగే రక్త దానం ద్వారా సేకరించిన రక్తంలో ఒక్క రక్తపు బొట్టు కూడా వృధా అవ్వకుండా చాలా జాగ్రత్తగా దానిని భద్రపరచాలని రెడ్ క్రాస్ సొసైటీ వారికి ఎస్పీ సూచించారు. ఈ రోజు రక్తదానం చేసిన పోలీస్ వారికి, మహిళ పోలీస్ లకు, యువతకు అభినందనలు తెలియజేసి ఇంకా యువత, ప్రజలు కూడా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని ఎస్పీ రవిశంకర్ రెడ్డి సూచించారు. పల్నాడు జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ రక్తదానం చేయడం ఆరోగ్యానికి ఎంతో మంచిది, రక్తదానం చేయడం వలన ఆరోగ్యసమస్యలు వస్తాయి అనే మాట అవాస్తవం కావున ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఇంతమంది చేత రక్తదానం చేయించి తద్వారా ఎంతోమంది ప్రాణాలను కాపాడడానికి తమ సహాయాన్ని అందించిన పల్నాడు జిల్లా ఎస్పీ రవి శంకర్ రెడ్డి ఐపీఎస్ కి మరియు వారి సతీమణి ఉమాదేవి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ ని మరియు వారి సతీమణి ఉమాదేవి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు విద్యార్థులు లి"226 మంది" రక్తదానం చేశారు. లి53 సంవత్సరాల వయస్సులో 54 సార్లు రక్తదానం చేసిన నరసరావుపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ భక్తవత్సల రెడ్డి ని, 21 సార్లు రక్తదానం చేసిన ఏఎస్ఐ కానిస్టేబుల్ ఎల్ శ్రీనివాసరావును మరియు 6 సార్లు రక్తదానం చేసినఉమెన్ కానిస్టేబుల్ ఐ కీర్తి నీ , అలాగే 29 సార్లు రక్తదానం చేసిన గాయత్రి ఎలక్ట్రానిక్స్ యజమాని శ్రీనివాస రెడ్డి ని ఈ సందర్భంగా ఎస్పీ వీరందరినీ సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ రక్తదాన శిబిరానికి కావలసిన అన్ని ఏర్పాట్లు చేసిన అదనపు ఎస్పీ(ఏఆర్) ని,ఏఆర్ డిఎస్పీ చిన్నికృష్ణ , %=×% లను ఎస్పీ రవిశంకర్ రెడ్డి అభినందించారు. ఈ రక్తదాన శిబిరానికి పట్టణంలోని యువత పెద్ద ఎత్తున పాల్గొని రక్తాన్ని దానం చేసినారు. ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించడంలో సహకారం అందించిన డి ఎం హెచ్ ఓ శోభారాణి , రెడ్ క్రాస్ సొసైటీ పల్నాడు జిల్లా చైర్మన్ డాక్టర్ కంజుల జగన్ మోహన్ రెడ్డి . పి వి యం శరత్ బాబు , వైస్ చైర్మన్,బత్తుల మురళీ , డాక్టర్ సృజన , శ్రీ రామాంజనేయులు , గెల్లి వీరా రెడ్డి , మేనేజింగ్ కమిటీ సభ్యులను ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ(ఏఆర్) రామచంద్రరాజు , క్రైమ్ అదనపు ఎస్పీ ఎస్ కె చంద్రశేఖర్ , నరసరావుపేట డిఎస్పి కె.వి మహేష్ , డాక్టర్లు, పోలీసు అధికారులు మరియు సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## అగ్ని బాధితులకు ఆర్థిక సహాయం అందించినఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్



బాపట్ల జిల్లా ప్రజా పాలన జూన్ 14 బాపట్ల:అగ్నిప్రమాదం సంబంధించి సర్వం కోల్పోయిన అగ్ని బాధితులకు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేయడం బాధితులకు కొంత ధైర్యాన్ని కల్పిస్తుందని ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి బత్తుల సురేష్ అన్నారు. బాపట్ల మండలం నందరాజుతోట గ్రామానికి చెందిన ఆరేపల్లి వెంకటరమణమ్మ పూరిఇంట్లో అద్దెకు ఉంటూ చిరు వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న తరుణంలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం సంభవించి పూర్తిస్థాయిలో ఇల్లు మొత్తం కాలిపోవడంతో కట్టుబట్టలతో రోడ్డుపై ఉన్న బాధితులకు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 25 కేజీల బియ్యం తో పాటు, రూ 4వేలు ఆర్థిక సహాయన్ని బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా బత్తుల సురేష్ మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న బాధితులను కొంతమేర ఆదుకునే అందుకు స్నేహితుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆర్గనైజేషన్ ఎల్లప్పుడూ ముందుంటుంది అన్నారు. బాధితులను ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీలు,వివిధ సంఘాల నాయకులు ముందుకు రావాలని కోరారు. అగ్నిప్రమాదం సంభవించడం వల్ల బాధితులకు సుమారు నాలుగు లక్షల రూపాయలు మేరా ఆస్తి నష్టం జరిగిందని పేదలను ఆదుకుని వారిని ఆర్థికంగా పెంపొందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయవలసిన అవసరం ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు,అధ్యక్షులు బండ్రెడ్డి గోపి, ఉపాధ్యక్షులు సుభాని,ట్రెజరర్ జోగి సువర్ణ రాజు, సభ్యులు విన్నకోట శ్రీనివాసరావు, చేగుడి దాసు, కందుల శ్రీకాంత్, కోటికలపూడి జయరాం, యాశం రాజా రమేష్,బొడపాటి మణికంత, గ్రామస్తులు సముద్రాలు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వారాహి విజయ యాత్ర విజయం సాధించాలని ప్రత్యేక పూజలు




బాపట్ల జిల్లా ప్రజా పాలన జూన్ 14: బాపట్ల పట్టణంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టిన ఊరు లో వేంచేసి ఉన్న సువర్చలా సమేత ప్రపత్యాంజనేయస్వామి దేవాలయ నందు పవన్ కళ్యాణ్ చేపట్టిన జనసేన వారాహి విజయ యాత్ర ఎటువంటి ఆటంకాలు లేకుండా సంపూర్ణంగా విజయం సాధించాలని ప్రత్యేక పూజలు చేసిన ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి, కర్లపాలెం మండల అధ్యక్షులు గొట్టిపాటి శ్రీకృష్ణ. ఉపాధ్యక్షులు చిలకల సురేంద్ర. బాపట్ల పట్టణ జనసైనికులు పసుపులేటి మహేష్,జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికులు గోగున ఆదిశేషు, ఇమ్మడిశెట్టి మురళీకృష్ణ, నాని. వీర మహిళలుకత్తి నాగలక్ష్మి,దివ్య తేజస్వి, మాధురీ. జనసైనికులురాంబాబు,వెంకట రామారావు,దేవి రెడ్డి శ్రీనివాసరావు, దంత నాగమల్లేశ్వరరావు మరియు జనసైనికులు అభిమానులు వీర మహిళలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో ఇంటింటికి మీ చదలవాడ కార్యక్రమం



పల్నాడు జిల్లా. నర్సరావుపేట .జూన్ 14 (ప్రజా పాలన ప్రతినిధి): భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో ఇంటింటికి మీ చదలవాడ కార్యక్రమాన్ని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్–ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు రావిపాడు గ్రామంలో రెండో రోజు నిర్వహించారు.తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో పథకాలను వివరించుకుంటూ సాగిన డా.చదలవాడ యాత్రలో మహిళలు, యువకులు,వృద్ధులు,అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని డా.చదలవాడ అరవింద బాబుకు సంఘీభావం తెలిపారు.ప్రతి ఇంటిలోని మహిళా డా.చదలవాడకు ఘన స్వాగతం పలుకుతూ....మంగళ హారతులతో మీరు గెలవాలి నరసరావుపేట అభివృద్ధి జరగాలని దీవెనలతో దీవించి వీర తిలకం దిద్దారు.సైకో పోవాలి సంక్షేమ సారధి చంద్రన్న రావాలంటూ కార్యకర్త నినాదాలు చేస్తూ డా.చదలవాడ అరవింద బాబును ఇంటింటికి తిప్పుతూ,ఇంటింటికి తెలుగుదేశం యాత్రలో నూతన ఉత్సాహాన్ని నింపారు.ఇంటింటికి తెలుగుదేశం,ప్రతి ఇంటికి సంక్షేమం అదే తెలుగుదేశం విధానమని ప్లకార్డులు ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో డా.చదలవాడ మాట్లాడుతూ.......జగన్ రెడ్డి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు వైసీపీ గుండాలకు,ఎమ్మెల్యే అనుచరులకు దక్కాయని సామాన్యులకు అందని ద్రాక్షగా సంక్షేమ పథకాలు మారాయని డా.చదలవాడ విమర్శించారు.తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించే బాధ్యత నేను తీసుకుంటానని హామీ ఇచ్చారు.2024లో తెలుగుదేశం పార్టీకి మీరు ఇచ్చే అవకాశం ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి ప్రస్థానానికి సహకారమన్నారు.వైసీపీ మాఫియా గుండాలను ఓడించకపోతే రాష్ట్రాన్ని వైసీపీ వైరస్ నాశనం చేస్తుందని ప్రజల వ్యక్తిగత ఆస్తులకు భద్రత లేకుండా పోతుందన్నారు.ప్రజాస్వామ్య బద్ధంగా పాలన సాగాలంటే సామాన్యుల ఆస్తులకు రక్షణ కల్పించాలంటే తెలుగుదేశం పార్టీని గెలిపించాలని డా.చదలవాడ ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు,రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షుడు పూదోట సునీల్,హెచ్.ఆర్.డి డైరెక్టర్ వల్లెపు నాగేశ్వరరావు,మండల పార్టీ అధ్యక్షుడు బండరుపల్లి విశేశ్వర్ రావు,గ్రామ పార్టీ అధ్యక్షుడు ఫ్రాన్సిస్,పూదోట హృదయ రాజు,కన్యాదార రాజు,మాదర్,ప్రసన్న,జిల్లా మహిళా అధ్యక్షురాలు దాసరి ఉదయ్ శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు రక్తదానం పై అవగాహనా సదస్సు



బాపట్ల జిల్లా ప్రజా పాలన జూన్ 14: సుశీల స్కూల్ ఆఫ్ నర్సింగ్ రామకృష్ణాపురం బాపట్ల సుశీల స్కూల్ అఫ్ నర్సింగ్ కాలేజ్ నందు ఈరోజు ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా సుశీల స్కూల్ ఆఫ్ నర్సింగ్ కాలేజ్ నందు రక్త దాన అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని గమ సిరి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పేర్లి సునీల్ విద్యాసంస్థల చైర్మన్ మాట్లాడుతూ అత్యఅవసర పరిస్థితిలో రక్తదానం చేయడం చాలా ప్రాముఖ్యమని, రక్త దానం చేయండి అందరినీ చేయించేలా చేయాలి అని చెప్పి ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులనిలకు అవగాహన కల్పించడం జరిగింది. అలాగేసుశీల స్కూల్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ కే. రత్నాకర్ మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల ఎన్నో ప్రాణాలు కాపాడినవారము అవుతాము ప్రతి 6 నెలలకి మనం రక్తదానం చేయవచ్చు అని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో పి. పి. టి. సి. టి. సి కౌన్సిలర్ ఎస్. నాగరాజా కుమారి మాట్లాడుతూ పరీక్షించి శుభ్రపరిచి వున్నా రక్తాన్ని మనం ఎక్కించు కోవాలని హెచ్ఐవి, ఎయిడ్స్ కానీ రాకుండా ఉంటుంది అని తెలియజేసారు. టీ. రమేష్ వి. హెచ్.ఎస్ మాట్లాడుతూ రక్తదానం చేయటం వలన వచ్చే ప్రయోజనాల గురించి రక్తధానం చేస్తే వచ్చే అపోహల గురించి తెలియజేసారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో గ్రామసిరి ప్రాజెక్ట్ మనేజర్ కె. వెంకటరావు మాట్లాడుతూ రక్తదానం చేయటం చాలా ప్రాముఖ్యమైనది. ప్రస్తుతం యువత అన్ని రంగాలలో ప్రముఖ పాత్ర వహిస్తున్నారు. యువత రక్తదానం చేయాలి అని సూచించారు. ఈ కార్యక్రమం లో వికాస్ ఎడ్యుకేషనల్ అకాడమీ డైరెక్టర్ షేక్. నజీర్ మాట్లాడుతూమానవ శరీరానికి రక్తం చాలా అవసరం. రక్తం ఇవ్వటం వలన కలిగే లాభాల గురించి తెలియజేసారు. ఈ కార్యక్రమం లో భాగంగా పాల్గొన్నవారు డి ఎస్ ఆర్ సి కౌన్సిలర్ షేక్ బాజీతునిషా , గ్రామసిరి ఎం అండ్ ఈ కె. శ్రీనివాసరావు, ఓ ఆర్ డబ్ల్యు ఎస్ కె. హేమలత, ఓ. లక్ష్మి, బి ఎల్ సుష్మా, షేక్ మస్తాన్ బి, గ్రామసిరి సిబ్బంది మరియు కాలేజీ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నరసరావుపేట పట్టణంలో టీడీపీ నేతలు కన్నా, డా.చదలవాడ పర్యటన



పల్నాడు జిల్లా .నరసరావుపేట .జూన్ 14 (ప్రజాపాలన ప్రతినిధి): నరసరావుపేట పట్టణంలో టీడీపీ నేతలు కన్నా లక్ష్మీనారాయణ, డా.చదలవాడ అరవింద బాబు పర్యటించారు.నరసరావుపేట పర్యటనలో ఉన్న టీడీపీ నేతలకు టీడీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.టీడీపీ కార్యకర్తల గృహాల్లో జరిగిన పలు శుభకార్యాలకు హాజరై టీడీపీ కార్యకర్తలను ఆశీర్వదించారు.అనంతరం టీడీపీ కార్యకర్తలు కన్నా లక్ష్మీనారాయణ,డా.చదలవాడ అరవింద బాబులను ఊరేగింపుగా నరసరావుపేట పట్టణంలో తిప్పుతూ.....తెలుగుదేశం జిందాబాద్, అరవింద బాబు నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేస్తూ నరసరావుపేట పట్టణంలో పండుగ వాతావరణం సృష్టించారు.

## ఆరోపణలు మాని అభివృద్ధిపై దృష్టి పెట్టండి



నరసాపురం, జూన్ 14 (ప్రజాపాలన ప్రతినిధి) : చించినాడ గ్రామంలోని 60 ఎకరాల పట్టా భూములలో10 ఎకరాలు తాను తీసుకున్నట్టు వైసీపీ నేతలు చేసిన ఆరోపణలలో ఎంతమాత్రం వాస్తవం లేదని నరసాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ఖండించారు. స్థానిక ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు ఆ ఆరోపణలను నిరూపిస్తే ఆ పది ఎకరాలను పేదలకు పంపిణీ చేస్తానని ఆయన స్పష్టం చేశారు. స్థానిక నియోజకవర్గ తెదేపా కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో పొత్తూరి రామరాజు మాట్లాడుతూ దళితులకు అండగా నిలిచిన కారణంగా తనపై వైసీపీ నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారని వారికి దమ్ముంటే రుజువు చేయాలని ఆయన సవాల్ విసిరారు. ప్రభుత్వం, అధికారులు, పోలీసులు మీవెంటే ఉన్నారని కావున ఆరోపణలను నిరూపించాలని లేనిపక్షంలో తక్షణమే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే ముదునూరి, వైసిపి నేతలు ఈ విధమైన అసత్య ప్రచారాలు మాని నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని ఆయన హితవుపలికారు. స్థానిక పద్మశ్రీ రైస్ మిల్లు నుండి కొత్త, పాత నవరసపురం వరకు రోడ్లు అధ్వానంగా మారాయని, నరసాపురం మండలంలోని లక్ష్మణేశ్వరం గ్రామం నుండి తూర్పుతాళ్లు వరకు, బియ్యపుతిప్ప నుండి వేములదీవి ఈస్ట్, వెస్ట్ రామన్నపాలెం, పేరుపాలెం, ముత్యాలపల్లి– మోడి, ముత్యాలపల్లి– వెంప రహదారులు అస్తవ్యస్తంగా ఉన్నాయని వర్షాకాలంలో ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వర్షాకాలం వచ్చిన ఇప్పటివరకు కాలువలపై ఉన్న లాకులకు తలుపులు బిగించలేదని వైసీపీ నేతలు పనికిమాలిన ఆరోపణలు మానుకొని వాటిపై దృష్టి పెట్టి అభివృద్ధి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి, పార్టీ సీనియర్ నాయకులు జక్కం శ్రీమన్నారాయణ, కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, అధికారి అనంతరామారావు, కొల్లు పెద్దిరాజు, షేక్ హుస్సేన్, పాల శివ, దొంగ మురళి, ఎర్రంశెట్టి నాగేశ్వరరావు, తాడివాడ రమేష్ బాబు, తిరుమాని హేమంత్, అందే రామకృష్ణ, పెమ్మాడ శశి, కొలచన పద్మ, భూపతి బాబ్జి, పెంద్ర శ్రీను, కొప్పినీడి నాగు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో ఆటపాటలతో విద్య



బాపట్ల జిల్లా ప్రజా పాలన జూన్ 14: ఐసిడిఎస్ సూపర్వైజర్ పి. త్రివేణిమూడు సంవత్సరాలు దాటిన పిల్లల్ని అంగన్వాడిలో చేర్పించాలి. అంగన్వాడి కేంద్రాల్లో ఆటపాటలతో నేర్పే విద్య విద్యార్థుల్లో సృజనాత్మకత ను పెంపొందిస్తుందని నర్సాయపాలెం సెక్టార్ సూపర్వైజర్ పి. త్రివేణి అన్నారు సెక్టార్ లోని కంకటపాలెం పంచాయతీ పరిధిలో అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించిన జన భాగి దారీ కార్యక్రమాన్ని సూపర్వైజర్ పి. త్రివేణి పర్యవేక్షించారు ఈ సందర్భంగా సూపర్వైజర్ పి. త్రివేణి మాట్లాడుతూ మూడు నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లల్లో 90 శాతం మెదడు అభివృద్ధి చెందుతుందని శారీరిక సాంఘిక భాష మానసిక మేద సృజనాత్మకత అభివృద్ధి సాధించడానికి పిల్లల్లో నైపుణ్యత పెంపొందించుటకు అంగన్వాడి కేంద్రాలు దోహద పడతాయన్నారు. మూడు సంవత్సరాల దాటిన పిల్లలందరినీ అంగన్వాడి కేంద్రాల్లో చేర్చాలని కోరారు. ఆటపాటల ద్వారా విద్యను అందించాలని పలు సలహాలు సూచనలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు అంగన్వాడీ సిబ్బందికి త్రివేణి వివరించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది పిల్లల తల్లిదండ్రులు చిన్నారులు వాలంటీర్లు పాల్గొన్నారు.

## రిలీజ్ కి రెడీ అయిన ఆనంద్ దేవరకొండ "బేబీ"



ఆనంద్ దేవరకొండ, విరాజ్ అశ్విన్ మరియు వైష్ణవి చైతన్య ప్రధాన పాత్రలలో నటించిన సినిమా బేబీ. ఈ మధ్య కాలంలో టాలీవుడ్ ప్రేక్షకులు అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాలలో బేబీ సినిమా ఒకటి. సాయి రాజేష్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని మాస్ మూవీ మేకర్స్ పతాకంపై ఎస్.కే.ఎన్ నిర్మించారు. ఈ చిత్రంలోని కొన్ని పాటలు ఇప్పటికే విడుదలై ప్రేక్షకులను యుాట్యూబ్ లో విపరీతంగా ఆకట్టుకున్నాయి. బేబి చిత్రానికి విజయ్ బల్గానిన్ సంగీతం అందిస్తున్నాడు. ముందుగా ఈ సినిమా నుంచి ఓ రెండు మేఘాలిలా మరియు దేవరాజ అని రెండు పాటలు విడుదలై మంచి వ్యూస్ తెచ్చుకున్నాయి. ఇక ఈ మధ్య రష్మిక మందాన ఈ సినిమా నుంచి విడుదల చేసిన బ్రేకప్ సాంగ్ ప్రేమిస్తున్నా అయితే యూత్ కి వెంటనే కనెక్ట్ అయిపోయి సూపర్ హిట్ గా నిలిచింది. ఇక ఈ సినిమా నుంచి నాలుగవ పాట కూడా ఈ వారం లో విడుదలకు సిద్ధంగా ఉంది. ఇలా టీజర్ మరియు పాటలతో విపరీతమైన క్రేజ్ తెచ్చుకున్న ఈ చిత్రం ప్రేక్షకులలో మంచి హైప్ తెచ్చుకోవడమే కాకుండా విడుదల తేదీ గురించి తెలుసుకోవడానికి ప్రేక్షకుల ను ఆసక్తిగా ఎదురుచూసేలా చేసింది. అయితే ఇప్పుడు సినీ ప్రియలందరూ ఎదురుచూస్తున్న ఆ అప్డేట్ ఎత్తకేలకి వచ్చేసింది. ఈ చిత్రాన్ని జూలై రెండో వారంలో విడుదల చేయాలని చిత్ర నిర్మాతలు నిర్ణయించారు. అయితే జులై 14 వ తేదీన విడుదల కి ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. వీటిని కూడా త్వరగా పూర్తి చేసుకొని జూలైలో అందరినీ అలరించడానికి సిద్ధమవుతుంది ఈ సినిమా. ఈ చిత్రానికి నిర్మాత SKN, ప్రొడక్షన్ హౌస్ మాస్ మూవీ మేకర్స్, రచన, దర్శకత్వం సాయి రాజేష్, సంగీతం విజయ్ బుల్గానిన్, సినిమాటోగ్రఫీ బాల్ రెడ్డి, ఎడిటింగ్ విప్లవ్, కళ సురేష్, సహ నిర్మాత ధీరజ్ మొగిలినేని, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ దాసరి వెంకట సతీష్, ప్రొ జీఎస్కే మీడియా, ఏలూరు శ్రీను, కొరియోగ్రాఫర్ పోలాకి విజయ్ లుగా వ్యవహరిస్తున్నారు.

## 50 మిలియన్ వ్యూస్ తో అదరగొట్టిన 'ఖుషి' ఫస్ట్ సాంగ్




విజయ్ దేవరకొండ హీరోగా సమంత హీరోయిన్ గా యువ దర్శకుడు శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కుతున్న లేటెస్ట్ లవ్ యాక్షన్ పాన్ ఇండియన్ ఎంటర్టైనర్ మూవీ ఖుషి. మైత్రి మూవీ మేకర్స్ సంస్థ పై గ్రాండ్ లెవెల్లో రూపొందుతున్న ఈ మూవీకి హేషం అబ్దుల్ వాహాబ్ సంగీతం అందిస్తుండగా జి మురళి ఫోటోగ్రఫీ అందిస్తున్నారు. యువత తో పాటు అన్ని వర్గాల ఆడియన్స్ లో ఖుషి మూవీ పై మంచి అంచనాలు ఉన్నాయి. ఇటీవల ఈ మూవీ నుండి రిలీజ్ అయిన ఫస్ట్ సాంగ్ నా రోజా నువ్వే కి విశేషమైన ఆదరణ లభిస్తోంది. ఐదు భాషల ఆడియన్స్ ని ఈ సాంగ్ అలరిస్తోంది. అయితే విషయం ఏమిటంటే, ఈ సాంగ్ అన్ని భాషల్లో కలిపి 50 మిలియన్ వ్యూస్ సొంతం చేసుకోవడంతో యూనిట్ ఆనందం వ్యక్తం చేస్తోంది. కాగా ఈ మూవీ నుండి సెకండ్ సాంగ్ త్వరలో విడుదల కానుంది. ఇంకా ఈ మూవీలో వెన్నెల కిషోర్, మురళి శర్మ, సచిన్ ఖేడేకర్, జయరాం తదితరులు కీలక పాత్రలు చేస్తున్నారు. కాగా ఈ మూవీని అన్ని కార్యక్రమాలు పూర్తి చేసి సెప్టెంబర్ 1న విడుదల చేయనున్నారు.

## సూపర్ పిక్ ను షేర్ చేసిన అల్లు స్నేహా



సోషల్ మీడియాలో రామ్ చరణ్ మరియు అల్లు అర్జున్ కలిసి ఉన్న ఫోటోలు మరియు వీడియోలు ఎప్పుడైనా తెగ వైరల్ అవుతూ ఉంటాయి. ఇద్దరు సింగిల్ ఫ్రేమ్ లో ఉన్నారు అంటే అది ఖచ్చితంగా వైరల్ అవ్వడం ఖాయం. తాజాగా అలాంటి ఫోటో ఒకటి ప్రస్తుతం సోషల్ మీడియాలో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. నేడు రామ్ చరణ్ – ఉపాసన దంపతుల వివాహ వార్షికోత్సవం. ఈ సందర్భంగా అల్లు అర్జున్ భార్య స్నేహా రెడ్డి సోషల్ మీడియా ద్వారా చరణ్ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసింది. ఆ సందర్భంగా అల్లు స్నేహా ఈ ఫోటోను షేర్ చేసింది. ఈ ఫోటో ఇటీవల జరిగిన వరుణ్ తేజ్ – లావణ్య త్రిపాఠిల వివాహ నిశ్చితార్థం సందర్భంగా తీసుకున్నారు. ఆ సమయంలో ఈ ఫోటోను ఎవరు షేర్ చేయలేదు. కానీ ఇప్పుడు చరణ్ దంపతులకు వార్షికోత్సవం సందర్భంగా స్నేహా రెడ్డి ఈ ఫోటోను షేర్ చేయడంతో వైరల్ అయ్యింది. రామ్ చరణ్ మరియు అల్లు అర్జున్ దంపతులను ఇలా చూస్తూ ఉంటే కన్నుల పండుగ అన్నట్లుగా ఉందని అభిమానులు మాట్లాడుకుంటున్నారు. ఇక ఈ మెగా హీరోల సినిమాల విషయానికి వస్తే రామ్ చరణ్ ప్రస్తుతం శంకర్ దర్శకత్వంలో గేమ్ ఛేంజర్ అనే సినిమాను చేస్తున్న విషయం తెల్సిందే. ఇక అల్లు అర్జున్ భారీ అంచనాల నడుమ పుష్ప 2 సినిమాలో నటిస్తున్నాడు. ఈ రెండు సినిమా లు కూడా కాస్త గ్యాప్ తోనే ప్రేక్షకుల ముందుకు వచ్చి ఎంటర్టైన్మెంట్ ను అందించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## అల్లరి నరేష్.. 30 ఏళ్ళు వెనక్కి



కామెడీ హీరోగా కెరియర్ స్టార్ట్ చేసి తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు సొంతం చేసుకున్న అల్లరి నరేష్ ఈ మధ్య కాస్త ట్రెండ్ మార్చాడు. రొటీన్ ఫార్ములాతో సాగిపోయే కామెడీ కంటెంట్ వర్క్ అవుట్ కాకపోవడంతో తనని తాను కొత్తగా రిప్రజెంట్ చేసుకుంటున్నాడు. అందులో భాగంగానే నాంది ఇట్లు మారేడుమల్లి ప్రజానీకం ఉగ్రం సినిమాలు చేశాడు. ఈ మూడు భిన్నమైన జోనర్స్ లో వచ్చిన సినిమాలే కావడం విశేషం. వీటిలో నాంది సినిమా అందరికి భాగా రీచ్ అయ్యింది. మిగిలిన రెండు సినిమాలు ఒటీటీలో రిలీజ్ అయిన తర్వాత ప్రేక్షకులకి కొంత వరకు కనెక్ట్ అయ్యాయి. థియేటర్స్ లో పెద్దగా మెప్పించలేదు. ఇదిలా ఉంటే ఇప్పుడు అల్లరి నరేష్ ప్రెజెంట్ ట్రెండ్ ని ఫాలో అవుతూ పీరియాడిక్ జోనర్ కథకి ఒకే చెప్పాడంట. సౌత్ నాట ఇప్పుడు అంతా పీరియాడిక్ చిత్రాల హవా నడుస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కాస్త ఎమోషనల్ టచ్ ఉంటుందని తను కూడా అదే ట్రై చేస్తున్నాడు. సోలో బ్రతుకే సో బెటరు సినిమాతో పరిచయం అయిన సుబ్బు దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కనుందని తెలుస్తోంది. పాతకాలం నేటివిటీకి సింక్ చేస్తే ఆడియన్స్ భాగా కనెక్ట్ చేస్తున్నారు. రీసెంట్ గా వచ్చిన విరూపాక్ష కూడా పీరియాడిక్ జోనర్ లోనే నడిచే కథ. త్వరలో ఈ మూవీకి సంబంధించి అఫీషియల్ ఎనౌన్స్ మెంట్ వచ్చే ఛాన్స్ ఉందంట. ఇక ఈ స్టోరీ లైన్ ఏంటి అనేది పూర్తిగా బయటకి రాలేదు కాని 1990 బ్యాక్ డ్రాప్ లో కథ నడుస్తుందని మాత్రం రివీల్ అయ్యింది. అయితే పీరియాడిక్ జోనర్ అనేసరికి ఎక్కువ మంది థ్రిల్లర్ యాక్షన్ లవ్ స్టోరీ లని ట్రై చేస్తున్నారు.

మరి అల్లరోడు కూడా అదే రూట్ లో థ్రిల్లర్ జోనర్ కథని ఎంచుకున్నాడా అనేది తెలియాల్సి ఉంది. ఇలా డిఫరెంట్ జోనర్ చిత్రాల తర్వాత అల్లరి నరేష్ తనపై ఉన్న కామెడీ హీరో ఇమేజ్ ని పూర్తిగా దూరం చేసుకునే పనిలో ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది. ఒక వేళ కామెడీ మూవీ చేసిన కూడా జాతిరత్నాలు టైప్ లో సిచువేషన్ ఫన్ తో ఉండే కథలైతేనే చేయాలని చూస్తున్నాడు. దీనికోసం అనుదీప్ కేవీని ఒక కథ సిద్ధం చేయమని నరేష్ చెప్పాడంట.

## విజయ్ మూవీ లో హీరోయిన్ పై క్లారిటీ ఇదే!



హీరో విజయ్ దేవరకొండ తన గీతా గోవిందం దర్శకుడు పరశురామ్ దర్శకత్వంలో నటించనున్న సంగతి తెలిసిందే. గీతా గోవిందం వంటి రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా వస్తున్న ఇంకా పేరు పెట్టని ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత దిల్ రాజు బ్యాంక్రోల్ చేయనున్నారు. ఈ సినిమాలో విజయ్ స్టార్ హీరోయిన్ పూజా హెగ్డేతో రొమాన్స్ చేయనున్నట్లు ఇటీవలి వరకు వార్తలు వచ్చాయి. కానీ తాజా అప్డేట్ ప్రకారం, పూజా హెగ్డే కాదని తెలుస్తోంది. విజయ్ దేవరకొండ సరసన లేడీ లీడ్ రోల్ లో నటించడానికి సీతా రామం తో సూపర్ హిట్ కొట్టిన మృణాల్ ఠాకూర్‌ని ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. నటీనటుల్లో మృణాల్ చేరికపై త్వరలో అధికారిక ప్రకటన వెలువడనుంది. ఇది విజయ్ మరియు మృణాల్ యొక్క మొట్టమొదటి కలయికను సూచిస్తుంది. గౌతమ్ తిన్ననూరి యొక్క కాప్ యాక్షన్ డ్రామాను విజయ్ ముగించిన తర్వాత ఈ చిత్రం ప్రారంభం కానుంది. విజయ్ ప్రస్తుతం ఖుషీ చిత్రంలో సమంతతో కలిసి నటిస్తున్నాడు. మరోవైపు మృణాల్ ఠాకూర్ నాని 30వ సినిమా షూటింగ్‌లో ఉంది.

## తరుణ్ భాస్కర్ తో వెంకటేష్..ఏంటి లేటు..!



పెళ్లి చూపులు సినిమాతోనే దర్శకుడిగా తన ప్రతిభ చాటుకున్న తరుణ్ భాస్కర్ ఈతరం యువత మెచ్చే సినిమాలను అందించడంలో సక్సెస్ అవుతున్నాడు. ఈ క్రమంలోనే వచ్చిన ఈ నగరానికి ఏమైంది కూడా సక్సెస్ అయ్యింది. ఆ తర్వాత డైరెక్టర్ గా సినిమాలు గ్యాప్ ఇచ్చి నటుడిగా డైలాగ్ రైటర్ గా కెరీర్ కొనసాగిస్తున్నాడు తరుణ్ భాస్కర్. ఐదేళ్ల గ్యాప్ తర్వాత తరుణ్ భాస్కర్ కీడా కోలా అనే సినిమా స్టార్ట్ చేశాడు. ఆ సినిమా పూర్తయిందని తెలుస్తున్నా రిలీజ్ ఎప్పుడు అన్నది ఇంకా అనౌన్స్ చేయలేదు. ఈ నగరానికి ఏమైంది సినిమా తర్వాత సురేష్ ప్రొడక్షన్స్ బ్యానర్ లో విక్టరీ వెంకటేష్ తో తరుణ్ భాస్కర్ ఒక సినిమా ప్లాన్ చేశారు. కథ అంతా రెడీ చేసి వెంకటేష్ కి వినిపిస్తే ఆయన కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు చెప్పుకొచ్చారు. కానీ ఇప్పటివరకు ఆ ప్రాజెక్ట్ సెట్స్ మీదకు వెళ్లలేదు. తరుణ్ భాస్కర్ లేట్ చేస్తున్నాడా లేదా ప్రొడక్షన్ హౌజ్ నుంచి వెయిట్ చేయమని ఆర్డర్స్ వచ్చాయో తెలియదు కానీ 3 4 ఏళ్లుగా వెంకటేష్ తో తరుణ్ భాస్కర్ సినిమా అని రెగ్యులర్ గా వార్తల్లో వినిపిస్తూనే ఉంది. సినిమా ఎప్పుడు వచ్చినా తరుణ్ భాస్కర్ మార్క్ కామెడీ కథలకు వెంకటేష్ లాంటి హీరో పర్ఫెక్ట్ గా సూట్ అవుతారని చెప్పొచ్చు. ముఖ్యంగా తన హీరోలకు ఒక సెపరేట్ స్టైల్ మేనరిజం పెట్టడంలో తరుణ్ భాస్కర్ చాలా టాలెంటెడ్ వెంకటేష్ ని ఎలా ప్రెజెంట్ చేస్తాడు అన్న ఎగ్జైట్మెంట్ అయితే ఆడియన్స్ లో ఉంది. దగ్గుబాటి ఫ్యాన్స్ కూడా వెంకటేష్ తరుణ్ భాస్కర్ సినిమా కోసం ఎదురుచూస్తున్నారు. వెంకటేష్ వేరే సినిమాల బిజీలో ఉంటూ తరుణ్ సినిమాను పక్కన పెట్టినట్టు తెలుస్తుంది. తరుణ్ భాస్కర్ కీడా కోలా హిట్ అయిన తర్వాత అయినా వెంకటేష్ తరుణ్ తో సినిమా చేస్తాడేమో చూడాలి. వెంకటేష్ ప్రస్తుతం శైలేష్ కొలనుతో సైంధవ్ సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా తర్వాత నెక్స్ట్ సినిమా డైరెక్టర్ ఎవరన్నది ఇంకా ఫిక్స్ చేయలేదు. అన్ని కుదిరితే ఈసారి తరుణ్ తో వెంకటేష్ సినిమా కన్ఫర్మ్ అవుతుందని అంటున్నారు. వెంకటేష్ ఫ్యాన్స్ కు మాత్రమే కాదు సగటు సినీ ప్రేక్షకులు కూడా ఈ క్రేజీ కాంబో ఫుల్ ఎంటర్టైన్మెంట్ మూవీ అందిస్తారని ఆశిస్తున్నారు.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com